# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 280 | హైదరాబాద్ | గురువారం | 27-03-2025 | పేజీలు: 08




## కాలం తెచ్చిన కరువు కాదు..
## కాంగ్రెస్ తెచ్చిన కరువు

**ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్ పై మండిపడ్డ కేటీఆర్**

**తెలంగాణ సాగునీటి కోసం బోరు బండ్లు మళ్లీ ప్రత్యక్షం**

**నాడు ఎండాకాలంలో కూడా మత్తళ్లు దుంకిన చెరువులు నేడు వట్టిపోతున్నాయి**



**హైదరాబాద్, మార్చి 26 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పంట చేలు పశువులకు మేతగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మాయమైన బోరు బండ్లు.. 15 నెలల కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన మూలంగా గ్రామాల్లో సాగునీటి కోసం మళ్లీ బోరు బండ్లు ప్రత్యక్షమయ్యాయని అన్నారు. సాగు నీళ్లు ఆగిపోయాయని.. వ్యవసాయం ఆగమైందని పేర్కొన్నారు. అయిదు నెలల కాంగ్రెస్ పాలనలో పచ్చని పొలాలు

మిగతా 2వ పేజీలో..

## ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా..? :

భట్టి అంటే గౌరవం ఉంది.. ఆది శ్రీనివాస్ అన్నీ మాట్లాడొచ్చా..

సీఎం ఓటుకు నోటు దొంగ అని నేను అనలేదు..

పీసీసీ పదవినీ రూ. 50 కోట్లకు కొన్నాడని కోమటిరెడ్డి అన్నారు..

ఇవి నా మాటలు కావు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలే అన్నారు: కేటీఆర్

2

# తెలంగాణలో ఉపఎన్నికలు రావు

అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కీలక ప్రకటన

ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచన

రాష్ట్ర అభివృద్ధే నా మొదటి ప్రాధాన్యత

కోర్టు తీర్పును సంతోషంగా స్వీకరిస్తాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం కీలక ప్రకటన చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో ఉపఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, ఈ అంశంపై ఆయన స్పష్టతనిచ్చారు. తెలంగాణలో ఉపఎన్నికలు రావని ఖరాఖండీగా ప్రకటించిన సీఎం, అసెంబ్లీ సభ్యులు ఎవరూ ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉపఎన్నికలపై ఊహాగానాలు చేస్తున్నవారికి సమాధానం ఇస్తూ, ఇలాంటి అంశాలపై కాకుండా ప్రజా సమస్యలపై దృష్టిపెట్టడం మేలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇతర పార్టీ నేతలు తమ

మిగతా 2వ పేజీలో..



### ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కఠినంగా ఉండాలి

రమ్మీ.. బెట్టింగులపై సీఎం రేవంత్ సీరియస్

బెట్టింగ్ వ్యవహారంపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం

2



### కేసీఆర్, హరీశ్ రావును విచారించాలి

బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

02

### ఓయూలో విద్యార్థుల అరెస్టు

హాస్టల్ గదుల్లోకి ప్రవేశించి ముందస్తు అరెస్టు

02

### క్రికెట్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్..

02

## కోర్టును ధిక్కరించి మాట్లాడతారా?

**జ్యూడిషియల్ మ్యాటర్ మాట్లాడొద్దని కోర్టు చెప్పింది**

**రూల్ బుక్ చదివి వినిపించినా సీఎం రాజ్యాంగాన్ని ఉల్లంఘించారు**

**గతంలో ఏమి కాలేదు.. ఇప్పుడు కూడా ఏమి కాదు**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**



**హైదరాబాద్, మార్చి 26 (ప్రజాక్షేత్రం):** మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టి సారిస్తామన్నారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ పైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే

మిగతా 2వ పేజీలో..

### కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణంలో లోపాలు

2

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఆనకట్టల డిజైన్, నిర్మాణం నిర్వహణలో లోపాలు





### ఛత్తీస్ గఢ్ మాజీ సీఎం ఇంట్లో సీబీఐ దాడులు

- రాయ్ పూర్, బిలాయిలోని భూపేశ్ బఘేల్ ఇంట్లో సోదాలు
- రూ. 6 వేల కోట్ల బెట్టింగ్ యాప్ కుంభకోణం
- వ్యవహారంలో స్కామ్ వెలుగులోకి

2

## నిన్నటి దాకా ఒకలెక్క.. ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క

- **రేవంత్ మంచోడు కాబట్టి.. మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు**
- **ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారు**



**హైదరాబాద్, మార్చి 26 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ పీసీసీ పదవి రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నడని చెప్పాడు. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారు అని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే

మిగతా 2వ పేజీలో..

## ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు కేటీఆర్

గౌరవంగా మాట్లాడతారనుకున్నా..

కానీ, రాష్ట్రాన్నే తప్పుదోవ పట్టిస్తరనుకోలే

నిరూపించు.. లేదా క్షమాపణ చెప్పు

మైకు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దు

సభలో డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం

సభ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్



2

## ఘోర విషాదం..



నిర్మాణంలో ఉన్న భవనం కూలి..

ఏడుగురు మృతి

నాణ్యత లోపంతో

కూలినట్లుగా భావిస్తున్నారు

భద్రాద్రి కొత్తగూడెం

జిల్లాలో ఘటన

2

# కాలం తెచ్చిన కరువు కాదు..
# కాంగ్రెస్ తెచ్చిన కరువు

మొదటిపేజి తరువాయి

మాయమైపోయాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథతో ఇంటింటికి అందిన తాగునీళ్లు.. నేడు మళ్లీ తాగునీటి కోసం బోర్లు, బావులు, ట్యాంకర్లను ఆడబిడ్డలు ఆశ్రయిస్తున్నారని చెప్పారు. నాడు ఎండాకాలంలో మత్తళ్లు దుంకిన చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు.. నేడు రైతన్నలపై కక్షగట్టిన కాంగ్రెస్ పాలనలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు వట్టిపోయాయని, పంటచేలు ఎండుతున్నాయని అన్నారు.

# తెలంగాణలో ఉపఎన్నికలు రావు

మొదటిపేజి తరువాయి



పార్టీలోకి వచ్చినా, మళ్లీ వెనక్కి వెళ్లినా, వాటితో సంబంధం లేకుండా ఉపఎన్నికలు జరిగే పరిస్థితి లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ అభివృద్ధి తన ప్రాధాన్యత అని స్పష్టం చేసిన సీఎం, ఉపఎన్నికల గురించి చర్చించేందుకు తన సమయం వృథా చేసుకోవడం లేదు అని చెప్పారు. ఈ అంశం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, తీర్పు వచ్చిన తర్వాత తాము దానిని స్వీకరిస్తామని చెప్పారు. ఇక, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరడం, ఆ వ్యవహారం హైకోర్ట్, సుప్రీం కోర్టుకు వెళ్లడం, త్వరలో కోర్టు తీర్పు రాబోతుందన్న వార్తలతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. వీరు రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లాల్సి వస్తుందని ఊహాగానాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇచ్చిన తర్వాత, కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్ నేతలు కొంత ఊపిరి పీల్చుకునే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర రాజకీయాల్లో కొనసాగుతున్న అనిశ్చితి పట్ల ఆయన చేసిన ప్రకటనతో ఉపఎన్నికలపై వదంతులకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఛత్తీస్ గఢ్ మాజీ సీఎం
# ఇంట్లో సీబీఐ దాడులు

- **రాయ్ పూర్, బిలాయిలోని భూపేశ్ బఘేల్ ఇంట్లో సోదాలు**
- **రూ. 6 వేల కోట్ల బెట్టింగ్ యాప్ కుంభకోణం వ్యవహారంలో స్కామ్ వెలుగులోకి**

**నేషనల్ బ్యూరో మార్చి 26(ప్రజాక్షేత్రం):** ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపేశ్ బఘేల్‌పై తాజాగా బెట్టింగ్ యాప్ కేసు ఉచ్చు బిగిస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించి ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరపగా.. తాజాగా బెట్టింగ్ యాప్ వ్యవహారంలో సీబీఐ దాడులు నిర్వహిస్తోంది. రాయ్‌పూర్, భిలాయిలోని ఆయన నివాసాల్లో సీబీఐ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. బఘేల్ కు అత్యంత సన్నిహితుడైన ఓ సీనియర్ పోలీసు అధికారి ఇంట్లోనూ ఈ దాడులు జరుగుతున్నాయి.

రూ.6000 కోట్ల విలువైన ఈ మహదేవ్ బెట్టింగ్ యాప్ కుంభకోణం వ్యవహారంలో ఇప్పటికే బఘేల్‌పై రాష్ట్ర ఆర్థికనేరాల విభాగం కేసు నమోదు చేసింది. 2023లో జరిగిన ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహదేవ్ ఈ స్కామ్ వెలుగులోకి వచ్చింది. బెట్టింగ్ యాప్‌ను రూపొందించేందుకు అప్పట్లో సీఎంగా ఉన్న భూపేశ్ తనను ప్రోత్సహించారని, ఆయనకు రూ.508 కోట్లు చెల్లించానంటూ యాప్ యజమాని శుభమ్ సోనీ సంచలన ఆరోపణలు చేశాడు. ఈ ఆరోపణలను బఘేల్ ఖండించారు. తాజా సోదాలపై అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. అయితే, మహదేవ్ బెట్టింగ్ యాప్ వ్యవహారానికి సంబంధించిన కేసులో ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఈడీ.. ఈ కుంభకోణంలో పలువురు కీలక రాజకీయ నేతలు, అధికారుల పాత్ర ఉన్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజాగా బఘేల్ నివాసంలో సీబీఐ దాడులు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సోదాలపై మాజీ సీఎం స్పందించారు. కాంగ్రెస్ పార్టీ కీలక సమావేశం కోసం తాను దిల్లీ వెళ్లబోతున్న సమయంలో సీబీఐ తమ నివాసానికి వచ్చినట్లు తెలిపారు. భాజపా కుట్రలో భాగంగానే తనపై ఈ దాడులు చేస్తున్నట్లు దుయ్యబట్టారు.

ఇటీవల మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి బఘేల్, ఆయన కుమారుడు చైతన్య నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సోదాల సందర్భంగా రూ.30 లక్షల నగదు, పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఆ తనిఖీల అనంతరం తిరిగివెళ్తున్న ఈడీ అధికారుల వాహనాలపై నిరసనకారులు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

# కేబినెట్ నిర్ణయంతో రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇవ్వబోతున్నాం..

- **ఉగాది నుంచి రేషన్ కార్డు హోల్డర్లకు సన్న బియ్యం ఇస్తాం..**
- **ఈ పథకంతో 84 శాతం మంది పేదలకు లబ్ధి చేకూరుతుంది..**
- **సన్న బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు కూడా ఇస్తాం: మంత్రి ఉత్తమ్**



**నేషనల్ బ్యూరో మార్చి 26(ప్రజాక్షేత్రం):** తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రేషన్ బియ్యంతో ఒక మాఫీయా నడిపిస్తున్నారు.. కేబినెట్ నిర్ణయం మేరకు రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇవ్వబోతున్నాం.. ఉగాది రోజు సన్న బియ్యం పథకం ప్రారంభం అవుతుంది అని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ కార్డు హోల్డర్లకు 6 కిలోల సన్న బియ్యం ఫ్రీగా అందజేస్తాం.. సన్న బియ్యంపై సభ్యులు ఏమైనా సలహాలు, సూచనలు చేస్తే తీసుకుంటాం.. ఏప్రిల్ మాసంలో కొత్త రేషన్ బియ్యం వస్తుంది.. ఈ పథకంతో 84 శాతం మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది.. సన్న బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు కూడా త్వరలో ఇస్తామని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

ఇక, గత ప్రభుత్వం చేసిన అప్పులు ప్రస్తుత ఇరిగేషన్ బడ్జెట్ లో పెట్టామని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ప్రాజెక్టుల పేరిట అప్పులు తీసుకున్నారు కానీ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు, ఆయకట్టు పెరగలేదన్నారు. ప్రాజెక్టుల విషయంలో ఎలాంటి వివక్ష ఉండదు అని తేల్చి చెప్పారు. కేటగిరి బేస్‌గా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తున్నాం.. అలాగే, SLBC ఘటన చాలా బాధాకరం.. ఈ ఘటన జరిగిన మూడు గంటల్లో నేను అక్కడ ఉన్నాను.. రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేస్తున్నాం.. ఇప్పటికీ ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఓయూలో విద్యార్థుల అరెస్టు

**హాస్టల్ గదుల్లోకి ప్రవేశించి ముందస్తు అరెస్టు**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**

ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు విద్యార్థులను నిద్ర నుంచి మేల్కొనక ముందు నుంచే హాస్టల్ గదుల్లోకి ప్రవేశించి బలవంతంగా అరెస్టు చేశారు. విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. ఓయూలో వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ ప్రజాస్వామ్య వాతావరణాన్ని సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చెప్పుకుంటున్నట్లుగా ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రజాపాలన, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఏడో గ్యారెంటీ అని చెప్పి ఓయూను పోలీసు రాజ్యంగా మార్చి విద్యార్థుల స్వేచ్ఛ, హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూలో ఎలాంటి ఆందోళనలు చేయకూడదంటూ ఈనెల 13న జారీ చేసిన ఏకపక్ష, నియంతృత్వ సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని పది రోజులుగా శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ఇప్పటికీ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.

# ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి
# అని మేము అనలేమా..?

- **భట్టి అంటే గౌరవం ఉంది.. ఆది శ్రీనివాస్ అన్నీ మాట్లాడొచ్చా..**
- **సీఎం ఓటుకు నోటు దొంగ అని నేను అనలేదు..**
- **పీసీసీ పదవినీ రూ. 50 కోట్లకు కొన్నాడని కోమటిరెడ్డ అన్నారు..**
- **ఇవి నా మాటలు కావు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలే అన్నారు: కేటీఆర్**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**

శాసనసభలో అధికార పక్షంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేటీఆర్‌ను ఉద్దేశించిన డిప్యూటీ సీఎం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు మిగతా సభ్యులు మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలపై నిలదీసే హక్కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మేం సభను ప్రోవోక్ చేయాలనుకుంటే చేయొచ్చు.. 30 శాతం కమీషన్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారు. 20 శాతం కమీషన్ అని సచివాలయంలో ధర్నాలు చేస్తున్నారు అని కేటీఆర్ అన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్‌తో పాటు హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు.

అనంతరం కేటీఆర్‌కు మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2009 నుంచి కలిసి పనిచేస్తున్నాం. ఆయన డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు నేను తొలిసారి ఎమ్మెల్యేగా వచ్చాను. ఆయనతో మాకు ఫ్రెండ్‌షిప్ ఉంది. గత 16 ఏండ్ల నుంచి ఆయనతో కలిసి పని చేస్తున్నాం. భట్టి గారంటే గౌరవం ఉంది. పెద్దన్నలాగా గౌరవిస్తాం. ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.



ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి అని మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. దాని మీద చర్య తీసుకోండి అని రెవెన్యూ మినిస్టర్‌ను కోరాను. 20 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేశారు. దాని మీద చర్య తీసుకోమని అడిగాను. రేవంత్ రెడ్డి రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కున్నాడని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్న మాటలు మేము అనలేమా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# కేసీఆర్, హరీశ్ రావును విచారించాలి

**బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**

కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు మండిపడ్డారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలి అని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.



# కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణంలో లోపాలు

- **మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
- **ఆనకట్టల డిజైన్, నిర్మాణం నిర్వహణలో లోపాలు**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**



మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని ఎన్డీఎస్‌ఏ తుది నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టి సారిస్తామన్నారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ ఫైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు.

తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# నిన్నటి దాకా ఒకలెక్కా..
# ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క

మొదటిపేజి తరువాయి

మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు. లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది.

సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. కేసీఆర్ పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగ తనాలు జరిగాయి. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. Brs గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

# ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడు కేటీఆర్

- **గౌరవంగా మాట్లాడతారనుకున్నా..**
- **కానీ, రాష్ట్రాన్నే తప్పదోవ పట్టిస్తరనుకోలే**
- **నిరూపించు.. లేదా క్షమాపణ చెప్పు**
- **మైకు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడొద్దు**
- **సభలో డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం**
- **సభ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**



అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉదయం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి కేటీఆర్ ప్రస్తావించారు. పనులు కావాలంటే కాంగ్రెస్ నేతలు 20, 30 శాతం కమీషన్లు తీసుకుంటున్నారనే ప్రచారం బయట జోరుగా జరుగుతోందంటూ వ్యాఖ్యానించారు. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా అధికార పార్టీ సభ్యులు స్పందిస్తూ తీవ్ర అభ్యంతరం తెలిపారు. బీఆర్ఎస్ సభ్యులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు కూడా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళన వాతావరణం నెలకొంది.

అనంతరం భట్టి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకు ఉందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. లేనిపక్షంలో కేటీఆర్ సభలో క్షమాపణ చెప్పాలంటూ భట్టి డిమాండ్ చేశారు. కేటీఆర్ గౌరవంగా మాట్లాడతారని ఊహించానని.. కానీ, ఆయన సభనే కాదు.. రాష్ట్రాన్నే తప్పుదోవ పట్టిస్తున్నారంటూ భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొద్దిసేపు అనంతరం స్పీకర్ కలుగజేసుకుని కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రవేశ ద్వారం వద్ద వారు నిరసనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20, 30 శాతం ప్రభుత్వమంటూ నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది.

# రాష్ట్ర ఆదాయం గణనీయంగా పడిపోయింది

- **కానీ మంత్రుల ఆదాయాలు రోజురోజుకి పెరుగుతున్నాయ్**
- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**



బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కేవలం ఒక్క ఏడాది పాలనలోనే తెలంగాణ అభివృద్ధిని నిలిచిపోయిందని, రాష్ట్ర ఆదాయం గణనీయంగా పడిపోయిందని విమర్శించారు. మంత్రుల ఆదాయాలు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతల పని దోచుకోవడం, దాచుకోవడమేనని ఆయన మండిపడ్డారు. రైతులకు మద్దతు ఇవ్వాల్సిన మంత్రులు హెలికాప్టర్లలో షికార్లు చేస్తుంటే, ఎండిన పంటలను పరిశీలించేందుకు మాత్రం సమయం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంలోని నేతలు రైతులను తీవ్రంగా అవమానిస్తున్నారని, వారి బాధను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించకపోతే, తాను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాననే భయంతోనే సభ నుంచి అన్యాయంగా సస్పెండ్ చేశారని జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ తెలంగాణలో ప్రస్తుతం కమిషన్ల వ్యవస్థ రాజ్యమేలుతోంది. కమిషన్ ఇవ్వకపోతే ఏ పనీ జరగడం లేదు. ప్రభుత్వ పనులన్నీ లంచాల ఆధారంగా నడుస్తున్నాయి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఘోర విషాదం..

- **నిర్మాణంలో ఉన్న భవనం కూలి.. ఏడుగురు మృతి**
- **నాణ్యత లోపంతో కూలినట్టుగా భావిస్తున్నారు**
- **భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘటన**

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 26(ప్రజాక్షేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న భారీ భవనం నేల కూలింది.ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో నిర్మాణంలో ఉన్న భారీ భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఆరు అంతస్తుల భవనం పూర్తిగా కూలిపోయింది. నిర్మాణంలో ఉన్న భవనం నాణ్యత లోపంతో కూలినట్టుగా భావిస్తున్నారు. ప్రమాద సమయంలో అందులో పనిచేస్తున్న కూలీలు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. సమీప ఇళ్లలోని ప్రజలు ప్రాణ భయంతో బయటికి పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియక ఆందోళనకు గురయ్యారు. వెంటనే ప్రమాద సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. భవనం కూలిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. భవనం కూలిన అనంతరం ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాసరావు పరార్ అయినట్లు సమాచారం. అయితే రామాలయ పరిసర ప్రాంతంలోని సూపర్ బజార్ సెంటర్లో నిబంధనలకు విరుద్ధంగా భవనం నిర్మించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో అనేకమంది సామాజిక కార్యకర్తలు ఈ భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా నాసిరకంగమైన పిల్లర్లతో నిర్మాణం చేపట్టారని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఫిర్యాదు చేయడం జరిగింది. ఐటిడి పిఓ రాహుల్ ఈ భవనాన్ని కూల్చివేయమని పంచాయతీ శాఖకు ఆదేశాలు జారీ చేశారని సమాచారం. అయినప్పటికీ ప్రాజెక్టు అధికారి ఆదేశాలను బేఖాతార్ చేయడంతోనే ఈ ప్రమాదం జరిగి పలువురు మరణానికి కారణమైందని టాక్ వినిపిస్తోంది. ఇంటి యజమాని సైతం సామాజిక కార్యకర్తలను అనేక రకాలుగా బెదిరింపులకు పాల్పడినట్లుగా తెలుస్తోంది. పట్టణంలోని అనేక బిల్డింగు నిర్మాణాలు ఇలాగే నిబంధన విరుద్ధంగా జరుగుతున్నాయని.. ఫిర్యాదు చేసినా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ప్రమాదానికి పూర్తిగా పంచాయతీ శాఖ బాధ్యత వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్రికెట్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్..

- **ఐపీఎల్ మ్యాచ్ ల కోసం టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం**
- **ఆర్టీసీ బస్సులను వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియంకు ఆపరేట్ చేయనున్నట్టు వెల్లడించారు**
- **గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 స్పెషల్ బస్సులను ఆపరేట్**

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**




ఐపీఎల్ జోష్ మరింత కిక్కిచ్చేలా క్రికెట్ లవర్స్ కోసం టీజీఎస్ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాదులో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ ల సందర్భంగా ప్రేక్షకుల కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తుంది.. ఐపీఎల్ కు వచ్చే ఫ్యాన్స్‌కి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ బస్సులను వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియంకు ఆపరేట్ చేయనున్నట్టు వెల్లడించారు గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసి అధికారులు. గ్రేటర్ పరిధిలోని 24 డిపోల నుంచి 60 స్పెషల్ బస్సులను ఆపరేట్ చేయనున్నట్లు తెలిపారు.

ఐపీఎల్ మ్యాచ్ లు జరగనున్న తేదీల్లో ఈ ప్రత్యేక బస్ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి.. మార్చ్ 27, ఏప్రిల్ 6, ఏప్రిల్ 12, ఏప్రిల్ 23, మే 5, మే 10, మే 20, 21 తేదీల్లో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ లకి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను అరెంజ్ చేసినట్టు అధికారులు వెల్లడించారు.. ప్రధానంగా ఘట్కేసర్, హయత్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, ఎల్బీనగర్, కోటి, లక్డీకపూల్, దిల్ షుఖ్ నగర్, మేడ్చల్, కెపిహెచ్బి, మియాపూర్, జేబీఎస్, ఈసీఐఎల్, బోయిన్పల్లి, చార్మినార్, చాంద్రాయణగుట్ట, మెహదీపట్నం, బీహెచ్ఈఎల్, వంటి వివిధ ప్రాంతాల నుంచి ఉప్పల్ స్టేడియంకు స్పెషల్ బస్సులు నడవనున్నాయి.

## బోడా శారదా కు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**ఎదులాపురం మున్సిపాలిటీ,చిన్న తండా కి చెందిన బోడా శారదా ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం మరియు రూ.2 వేలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.భాస్కర్,పూల్ సింగ్, కళ్లెం శేశిరెడ్డి,భద్రు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అకారణంగా తనను సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేసిన పంచాయతీ కార్యదర్శి సమిహ



**విశాఖపట్నం,మార్చి 26(ప్రజాక్షేత్రం):**అధికారులు తన పై కక్ష గట్టి అకారణంగా తనను సస్పెండ్ చేసారని పంచాయితీ కార్యదర్శి సమిహ ఆరోపించారు.బుధవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పదేళ్లుగావిధి నిర్వహణలో తన ఉద్యోగం కోసం పోరాటం చేసానని చెప్పారు.తనకు జరిగిన అన్యాయం పై ఇప్పప్పటికీ పోరాటం చేస్తున్నానని అన్నారు.తనకు ముంచింగ్ పుట్ లో పోస్టింగ్ ఇచ్చారని అక్కడే తనకు కష్టాలు మొదలయ్యావని తెలిపారు.బీసీ ఇ కేటగిరీలో తనకు ఉద్యోగం వచ్చిందని చెప్పారు.

పోస్టింగ్ ఎక్కడ ఇస్తే అక్కడే చేసానని వెల్లడించారు.ఉద్యోగంలో అంతర్గతంగా పలు సమస్యలను ఎదుర్కొన్నానని పేర్కొన్నారు.5 ఏళ్లలో డిప్యుటేషన్ మీదే పని చేసానని పేర్కొన్నారు. మొత్తం చాలా వరకు ఏజెన్సీ ప్రాంతంలోనే పని చేసానని అన్నారు. 2019లోనే జనరల్ ట్రాన్స్ఫర్ వచ్చిందని చెప్పారు.అప్పటి నుంచి కష్టాలు ప్రారంభమయ్యావని అన్నారు.అధికారుల కక్ష సాధింపు చర్యలలో భాగంగా తన జీతం అకారణంగా ఆపేశారని ఆరోపించారు.కలెక్టర్ అనుమతి లేకుండా ఒక స్వీపర్ కు కూడా జీతం ఆపకూడదనే రూల్ ఉందన్నారు.అలాంటిది తన జీతాన్ని ఎందుకు అపారో కారణం చెప్పాలన్నారు.నిలదీసి అడిగితే విధులకు గైర్హాజరు తోనే జీతం ఇవ్వలేదని అంటున్నారని చెప్పారు.

2019 లో ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు తనకు జీతం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తను విధులు నిర్వహించకుండానే అన్ని అభివృద్ధి పనులు ఎలా చేయించగలనని అన్నారు.

సమర్థవంతంగా తన విధులు నిర్వహించిన తనకు ఇవ్వాలిసిన జీతం ఇవ్వలేదని ఆరోపించారు.తోటాడ పంచాయితీ ఖాళీగా ఉంది అక్కడ తనకు వేయాలని అధికారులను కొరిన తన మొర అలకించకుండా అక్కడ వేరే వాళ్ళను వేసి తనకు అన్యాయం చేసారని ఆవేదన చెందారు.రాజకీయాలకు నా జీవితం బలి అయిందని అన్నారు.

తన జీవితంలో చివరి దశలో ఉన్నానని చెప్పారు.ఉద్యోగంలో పలువురు అధికారులు అకారణంగా తనను వేధించడం మొదలెట్టారని తెలిపారు.2019 నుంచే తనకు ఈ వేధింపులు మొదలయ్యాయని అన్నారు.విధులకు హాజరయిన తనకు హాజరు పట్టికలో ఆబ్సెంట్ వేసే వారని చెప్పారు.చివరికి జిల్లా కలెక్టర్ కు కూడా తన బాధ చెప్పుకోవడం జరిగిందన్నారు.గత పదేళ్ల గా పోరాటం చేస్తున్న ఈ సమయంలో తనకి షోకాజ్ లేకుండా మెమో లేకుండా సస్పెన్షన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది చాలా అన్యాయమన్నారు.ఎటువంటి విచారణ లేకుండానే తన పై తప్పుడు ఆరోపణలు చేసి తనను శిక్షించడం విచారకరమని చెప్పారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణ కూడా తన గోడు వినిపించకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తన పోస్టింగ్ తనకు ఇవ్వమని ప్రాధేయపడిన కలెక్టర్ వినిపించుకోలేదన్నారు.తన పట్ల కలెక్టర్ అమర్యాదగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి కానీ అలా జరగలేదని తెలిపారు.

తన సస్పెన్షన్ వ్యవహారం పై పునరాలోచించాలని కలెక్టర్ కి ఎన్ని మార్లు కోరిన అసలు పట్టించుకోలేదని అన్నారు.తన వ్యవహారం పై జాయింట్ కలెక్టర్ ఎంక్వేరి అధికారిగా వేశారని అన్నారు.

తను ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హురాలని నివేదిక ఇవ్వడం దుర్మార్గం అన్నారు.తనకు ఎక్కడ కూడాసరైన గౌరవం ఇవ్వలేదని పేర్కొన్నారు.తన పోస్టింగ్ తనకు ఇవ్వాలని ఆమె కోరారు.

## సీసీ రోడ్ల నిర్మాణం కార్పొరేటర్ కృషి ఫలితమే

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**



**ఖమ్మం,మార్చి 26 (ప్రజాక్షేత్రం):** ఖమ్మం మున్సిపాలిటీలోని 8 వ డివిజన్,వై ఎస్ ఆర్ నగర్ లో దాదాపుగా సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయింది.డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్ డివిజన్ అభివృద్ధిలో భాగంగా ఎనలేని కృషి చేశారు. వారి రాజకీయ అనుభవంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగాయి.దాదాపుగ రూ.4కోట్ల పై చిలుకు నిధులు రోడ్ల నిర్మాణం కొరకు సైదులు రాబట్టారు.డివిజన్ అభివృద్ధి కోసం బాలపేటలో రూ.4కోట్ల నిధులతో సెంటర్ లైటింగ్ తో సహా రోడ్డు వైడింగ్ నిర్మాణం పనులు సైదులు రాబట్టారు.రాజకీయ శక్తులు ఎన్ని అడ్డంకాలు సృష్టించిన తన అత్మస్థైర్యంతో డివిజన్ అభివృద్ధి కోసం ముందుకు సాగారు. వారి కృషి ఫలితమే ఈ అభివృద్ధి పనులు.ఇంకా కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి.అవి కుడా త్వరగా పూర్తి చేస్తానని అన్నారు.డివిజన్ అభివృద్ధి కోసం పట్టుదల,కృషి,శ్రమ తో నిరంతరం పర్యవేక్షిస్తూన్న కార్పొరేటర్ లకావత్ సైదులు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కోనపురి సాంబశివుడు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ శేఖర్ రెడ్డి

**వలిగొండ,మార్చి 26(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెంలో బుధవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు తెలంగాణ ఉద్యమ నాయకులు కోనపురి సాంబశివుడు 14వ వర్ధంతి సందర్భంగా దాసి రెడ్డి గూడెంలో స్మారక స్తూపం వద్ద భువనగిరి మాజీ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,దూదిమెట్ల బాలరాజు,మొగిళ్ళ శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, సాంబశివుడికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,జిల్లా నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇకపై వాణిజ్య సంస్థలు,మాల్స్,మల్టిప్లెక్స్‌లలో పార్కింగ్ ఉచితం

**కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే**




**విశాఖపట్నం,మార్చి 26(ప్రజాక్షేత్రం):**వాణిజ్య సంస్థలు,మాల్స్, మల్టిప్లెక్స్‌లలో పార్కింగ్ రుసుమును యాజమాన్యాలు,బయటి వ్యక్తులు వసూలు చేయడం, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పార్కింగ్ దుర్వినియోగం కాకుండా నిరోధించడంపై ఏపీ రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఖచ్చితమైన ఉత్తర్వులు జారీ చేసిందని ఇది అన్ని జిల్లాల్లో మున్సిపల్ అధికారులు కచ్చితంగా అమలు చేయవలసి ఉందని కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే తెలిపారు.

బుధవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జీవో ఎంఎస్ నెంబర్.44 ప్రకారం ఈ ఏడాది మార్చి 24న జారీ చేసిన జీవోలో,గతంలో జారీ చేసిన 2017 మార్చి 28న జీవో ఎంఎస్ నెంబర్.119 ను అమలు చేయాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులను కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు .ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ అధికారులు జీవో అమలుకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ మోడల్ బిల్డింగ్ బైలాస్2016 ఆధారంగా రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్యకలాపాలకు వర్తించే ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ రూల్స్ 2017ను ప్రభుత్వం జారీ చేసిందన్నారు.అందులో పేర్కొన్న విధంగా భవనాలలో తప్పనిసరిగా పార్కింగ్ స్థలాన్ని అందించడానికి నిబంధనలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాల్స్, మల్టీప్లెక్స్‌లు మొదలైన వాటి నుండి పార్కింగ్ రుసుము వసూలుకు వ్యతిరేకంగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. పార్కింగ్ స్థలాన్ని ఉచితంగా అందించాలని అభ్యర్థించడం జరిగిందన్నారు.

వాణిజ్య సంస్థలు,మాల్స్,మల్టిప్లెక్స్‌లలో వసూలు చేస్తున్న పార్కింగ్ రుసుమును హేతుబద్ధీకరించడానికి,నియంత్రించడానికి,యాజమాన్యాలు, బయటి వ్యక్తులు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పార్కింగ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మార్గదర్శకాలను ప్రతిపాదించారని వికాస్ పాండే తెలిపారు.తాము సమర్పించిన వినతిపత్రంలో అంశాలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్,డైరెక్టర్ ప్రతిపాదన హేతుబద్ధమైనది సమర్థనీయమైనదని టౌన్, కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ కు సమర్పించారని, దీన్ని పరిగణించవచ్చునని కూడా తెలిపారు.

ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాత వాణిజ్య సంస్థలు,మాల్స్, మల్టీప్లెక్స్‌లలో వసూలు చేస్తున్న పార్కింగ్ రుసుమును హేతుబద్ధీకరించడానికి, నియంత్రించడానికి,బయటి వ్యక్తులచే పార్కింగ్ దుర్వినియోగాన్ని నిరోధించడానికి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా,ఈ క్రింది మార్గదర్శకాలను జారీ చేస్తుందన్నారు.

వాహనాల పార్కింగ్ వ్యవధిమొదటి 30 నిమిషాల వరకు ఉచితం అంటే,ఏ వ్యక్తి నుండి పార్కింగ్ ఫీజు రుసుము వసూలు చేయబడదని అన్నారు.30 నిమిషాల పైన తర్వాత ఒక గంట వరకు వాహనం పార్క్ చేసిన వ్యక్తికి ఎంత మొత్తానికి అయినా బిల్లు ఇస్తే అది కూడా ఉచితంగానే పేర్కొన్నారు.ఒక గంట పైన సంబంధిత మాల్ మల్టీప్లెక్స్‌లో షాపింగ్ చేసినట్లు రుజువు చూపించకపోతే ఇతర వ్యక్తుల విషయంలో పేర్కొన్న వ్యవధికి సూచించిన పార్కింగ్ రుసుము వసూలు చేయవచ్చన్నారు.

వాహనాన్ని పార్క్ చేసిన వ్యక్తి పేర్కొన్న వ్యవధిలో చెల్లించాల్సిన పార్కింగ్ రుసుము సంబంధిత మాల్,మల్టిప్లెక్స్‌లో షాపింగ్ చేసినట్లు రుజువుగా బిల్లు, సినిమా టికెట్ చూపిస్తే ఉచిత పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు.ఇతర వ్యక్తుల విషయంలో పేర్కొన్న వ్యవధికి సూచించిన పార్కింగ్ రుసుము వసూలు చేయవచ్చునని తెలిపారు.

ఈ ఆదేశాలు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయన్నారు. వాణిజ్య సంస్థలు,మాల్స్,మల్టిప్లెక్స్‌లలో పార్కింగ్ ప్రాంతాలను నిర్వహిస్తున్న సంబంధిత వ్యక్తులు,ఏజెన్సీలందరూ వీటిని నిశితంగా ఈ ఆదేశాలు పాటించాలన్నారు.ఆదేశాల దిక్కరిస్తే ఏపీ కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తదనుగుణంగా ఈ విషయంలో తదుపరి అవసరమైన చర్య తీసుకుంటారని ప్రభుత్వ ఉత్తర్వులలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ పేర్కొన్నట్లు వికాస్ పాండే తెలిపారు. కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్ స్టేట్ ప్రెసిడెంట్ వి.విక్రమ్ రాజు మాట్లాడుతూ తమ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస పాండే గత ఆరు సంవత్సరాలుగా దీనిపై పోరాటం చేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించి దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. మాల్స్, వాణిజ్య సంస్థలు ,మల్టీప్లెక్స్ అధినేతలు హైకోర్టుకెళ్లి దీనిపై స్టే తెచ్చుకునే అవకాశం ఉందని అన్నారు.హైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి స్టే కోసం ఎటువంటి ఆదేశాలు జారీ చేయ కూడదని కోరారు.ఈ సమావేశంలో కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ సెక్రటరీ దొడ్డి చంద్రశేఖర్, విశాఖ జిల్లా ఇన్చార్జ్ ఇక్బాల్ జాఫర్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, విద్యాసాగర్,ఏ. చంద్రశేఖర్, శ్రీధర్,శ్రీనివాస్,జుగల్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అధికారకంగా నూకాలమ్మ పండగను నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు విజ్ఞప్తి

- **తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**
- **బర్మాక్యాంప్ నూకాలమ్మ జాతరకు ముమ్మర ఏర్పాట్లు..**
- **10,000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం...**
- **బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం**

**విశాఖపట్నం,మార్చి 26(ప్రజాక్షేత్రం):**కంచరపాలెం బర్మా క్యాంపులో కొలువుదీరిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉగాది పర్వదినాన పురస్కరించుకొని ఏడవ రోజు సందర్భంగా పదివేల మందికి పైగా అమ్మ వారి ప్రసాదాన్ని స్వీకరించారు.ఈవో రాజ గోపాల్ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది,గ్రామ పెద్దలు ఉగాది సంబరాలకు ముమ్మర ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందజేసిన జనసేన నాయకుడు ముక్క శ్రీనివాసరావు (గోల్డ్ మాన్), తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్,ఈవో రాజగోపాల్ కి గ్రామ అధ్యక్షుడు బొగ్గు శీను ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బొగ్గు శీను మాట్లాడుతూ 58 వ వార్షికోత్సవ సందర్భంగా బర్మా గాంధీశికుల తరతరాల ఆచార సాంప్రదాయంగా ఇక్కడి అమ్మవారి ఉత్సవాలు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయన్నారు.ఈ నెల 29 తేదీన అమ్మవారి కొత్త సంవత్సరాది ఉగాది పండుగ కు ముమ్మర ఏర్పాట్లు చేశామని చెప్పారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా చరిత్ర కలిగిన ఇక్కడి నుకాంబిక అమ్మవారి పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు. పది రోజుల పాటు అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడం పట్ల గ్రామ అధ్యక్షుడు బొగ్గు శ్రీను బృందాన్ని అభినందించారు. గోల్డ్ మాన్ మాట్లాడుతూ అమ్మవారి జాతరలో తాను కూడా భాగస్వామ్యం అవ్వడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఆలయ ఈవో రాజ గోపాల్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు జాతర మహోత్సవానికి ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు.అలాగే గ్రామ అధ్యక్షుడు బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాలు,అమ్మవారికి విశేషాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయన్నారు. అలాగే పండుగకు సహకరిస్తున్న జీవీఎంసీ పారిశుద్ధ కార్మికులు, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 40 వ వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి సంగు వాసు, ఉత్సవ కమిటీ సభ్యురాలు నాగమణి,పీ.వీ.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎండిన పంట పొలాలను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి**

**కె.టీ.దొడ్డి,మార్చి 26(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రామాల్లో పంటలు ఎండిపోయాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గద్వాల నియోజకవర్గం, కె.టీ.దొడ్డి మండల పరిధిలోని కొండాపురం,వెంకటాపురం,ఉమీత్యాల గ్రామాలకు ర్యాలెంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజ్ కింద సాగునీరు రాక ఎండిన వరి పొలాలను,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించి,రైతులతో మాట్లాడి,జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ మరియు ఎస్ ఈ రహిముద్దీన్ తో చారవాణి ద్వారా మాట్లాడారు. అనంతరం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నీరు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువ పంటలు ఎండిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదనన్నారు.రైతు భరోసా,రైతు రుణమాఫీ పథకాలు ప్రభుత్వం చెబుతున్న ప్రకారమే అట్టర్ ఫ్లాఫ్ అయ్యాన్నారు .ఏ గ్రామంలో చూసినా భరోసా,రుణమాఫీ అందని రైతులు కోకొల్లలుగా ఉన్నారన్నారు.వీటికి తోడు మళ్లీ వేసిన పంటలు సహితం ఇలా నీళ్లు కరెంటు సమస్యలతో ఎండిపోతుంటే రైతుల బాధలు చెప్పనలవి కాదన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు 448 మంది అన్నదాతలు ప్రభుత్వ నిర్వాకం వల్ల బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు.ఇంత జరిగినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు.ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక,వ్యవసాయ, విద్యుత్‌శాఖల సమన్వయంతో పని చేస్తే.. గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపోయేది కాదని ,అలాగే రైతు రుణమాఫీ,రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగినా రైతుల మరణాలు ఉండేవి కాదన్నారు.ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు,మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు.ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు,మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మోనేష్,అంగడి బస్వరాజు,పటేల్ జనార్దన్ రెడ్డి,డి.శేఖర్ నాయుడు,ఎస్.రాము నాయుడు,శ్రీ రాములు,బిచుపల్లి,కురువ పల్లయ్య,బాసు గోపాల్,వెంకటేష్‌నాయుడు,రాయపురం వీరేష్,కృష్ణ రెడ్డి,నక్క రవి,కిషోర్,నరసింహులు,మద్దిలేటి,వీరేష్ గౌడ్,ముని మౌర్య,తిరుమల్లేష్,ప్రహ్లాద్,చిన్న,సామెల్,ఆంజనేయులు,చిన్న హనుమంతు,కృష్ణ,అనిల్,నాయుడు,నల్ల గట్టు రాముడు,కామేష్ మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగే ధర్నాలో పాల్గొనండి

**రాష్ట్ర జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫిక్.**


**ఏలూరు జిల్లా,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**చింతలపూడి ముస్లింల హక్కులను కాల రాయడానికి ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల 29వ తేదీన ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు తరపున విజయవాడలో నిర్వహించే ధర్నాకు ముస్లిం సమాజం యావత్తు తరలి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చింతలపూడిలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వలన దేశంలో ఉన్న ముస్లింల మనోభావాలను దెబ్బతీసేలా బిల్లును కేంద్రం ప్రవేశ పెట్టిందని,ఈ బిల్లు ద్వారా ముస్లింల ఆర్థిక మూలాలు దెబ్బతింటాయని అన్నారు. ముస్లింల పూర్వీకులు ఇచ్చిన ఆస్తులను హరింప చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ప్రవేశపెట్టిందని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జమాతే ఇస్లామీ హింద్ తెలియజేస్తున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బిల్లు సవరణలు చేయడం కాకుండా పూర్తి బిల్లును ఉపసంహరించుకోవాలని జమతే ఇస్లామి హింద్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ముస్లింలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు మతపరమైన హక్కులు ఉన్నాయని వాటిని ఈ బిల్లు ద్వారా రూపుమాపడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు ఈనెల 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం అందించే ఇఫ్తార్ విందును ముస్లిం సమాజం బహిష్కరించాలని కోరారు. అపార అనుభవం దురదృష్టి ఉన్న నాయకుడిగా చంద్రబాబుకు మంచి పేరు ఉందని,ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం ప్రవేశపెట్టిన సవరణ బిల్లు వ్యతిరేకంగా గళం విప్పి ముస్లింల మనోభావాలను మత పరమైన హక్కులను కాపాడాలని కోరారు.ఈ నెల 29న ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తరుపున జరిగే ధర్నాకు కులమతాలకు అతీతంగా లౌకిక వాదులు ప్రజాస్వామ్య వాదులు అందరూ పాల్గొనాలని,నేడు ముస్లింలకు జరుగుతున్న అన్యాయం రేపు వేరే మతాలు కూడా జరగవచ్చు అని రాజ్యాంగ బంధమైన హక్కు కోసం జరిగే ధర్నాలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మహమ్మద్ రఫీక్ కోరారు.

## ప్రభుత్వ హామీల కమిటీ మెంబర్ గా కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్.

**ఏలూరు జిల్లా,మార్చ్ 26 (ప్రజాక్షేత్రం):**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీలు నియమాల కమిటీ,ఎథిక్స్ కమిటీ,పిటిషన్ల కమిటీ, ప్రివిలేజెస్ కమిటీ,ప్రభుత్వ హామీల కమిటీల ఏర్పాటు చేశారు.అనంతరం అమరావతి అసెంబ్లీలో శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన జరిగిన మొదటి సమావేశంలో ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ మెంబెర్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.



# చిన్నంపేట ప్రాంతంలో పులి సంచరించడం లేదని తెలిపిన ఫారెస్ట్ అధికారులు.



**ఏలూరు జిల్లా,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**చాట్రాయి మండల పరిధిలోని చిన్నంపేట ప్రాంతంలో పులి తిరుగుతుందని వదంతులు వచ్చాయి.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టీ.సత్యనారాయణ ఆదేశాలతో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కే ఎస్ వి హరి గోపాల్, బీట్ ఆఫీసర్ కె. మరియదాసు ఘటన స్థలాన్ని పరిశీలించారు.అవి పులి అడుగుజాడలు కావని నిర్ధారించారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని భరోసా కల్పించారు.

# ఆన్లైన్లో బెట్టింగ్ ఆటలు.. ఛిద్రమవుతున్న జీవితాలు..!

- బెట్టింగ్ యాప్స్ ఉచ్చులో పడి తనువు చాలిస్తున్న యువత.
- ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై శ్రీశైలం యాదవ్ వెల్లడి.



**బంట్వారం మార్చి 26(ప్రజాక్షేత్రం):** బంట్వారం మండల కేంద్రంలో యువత, విద్యార్థులు బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్లకి అలవాటు పడవద్దని అత్యాశకు పోతే అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటారని ఎస్సై శ్రీశైలం వెల్లడించారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్సఆడినా,ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని స్థానిక ఎస్సై శ్రీశైలం యాదవ్, హెచ్చరించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మద్యం తాగి అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని సూచించారు. కాబట్టి మిమ్మల్ని నమ్ముకొని మీకంటూ ఒక కుటుంబం ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలి.ఈ మేరకు బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ... సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతుందన్నారు. వీటి కట్టడికి పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఇన్ఫ్లుయెన్సర్ లపై, వ్యక్తులపై కేసులు నమోదు కావడం జరుగుతుందన్నారు.ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకులు సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర సాఫ్ట్ వేర్ ఉంటుందని, ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది.ఈ అక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,తెలిపారు. జిల్లా సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని సూచించారు. ఆన్లైన్ బెట్టింగ్ ,ఆన్లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

# ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి.

**పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య.**

**పెద్దపల్లి,మార్చి26(ప్రజాక్షేత్రం):**ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తుచా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు,ఉత్తర్వులు ,ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా పరిశ్రమల అధికారి,మైనింగ్ శాఖ ఉప సంచాలకులు,లేబర్ అధికారి,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 28న ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక.

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**



**పెద్దపల్లి,మార్చి26(ప్రజాక్షేత్రం):**మార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్షకు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్ అండ్ మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత కోరకు దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్,వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్షకు సంబంధించిన మరియు శరీర దారుఢ్యము కి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్,మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని,జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని,దీనికి 171/2 నుంచి 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియం కి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చునని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు.
- పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి.
- మంథని,ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.



**ముత్తారం,మంథని,మార్చి26(ప్రజాక్షేత్రం):**రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని,ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం,నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను,ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను,వసతి గృహం,అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోరు బావులు,చెట్లు,ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.మంథని పట్టణంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని,రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ,భోజనశాల,వంటగది పరిశీలించారు.పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ సేకరణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,ఆన్లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు.ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని,కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,మంథని తహసిల్దార్ గిరి,ముత్తారం ఎంపీడీవో సురేష్,ఎంపీఓ గోవర్ధన్,కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి.

- పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు.
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన.
- ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి.
- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్.



**పెద్దపల్లి,మార్చి26(ప్రజాక్షేత్రం):**యాసంగి మార్కెటింగ్ సీజన్ జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభించేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకోవాలని అన్నారు.నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని ,ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఓపిఎంఎస్ ట్యాబ్ లను సీజన్ ప్రారంభం ముందే చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు,ప్యాడీ క్లీనర్, టార్పాలిన్,గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు.త్రాగు నీరు,విద్యుత్ సరఫరా,లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని,చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని,అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు.వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్,జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు శ్రీకాంత్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల భూముల కబ్జాకోరు రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టును ఖండించండి
- పట్టాలు పొందిన పేదలకు తక్షణమే స్థలాలను ఇవ్వాలి
- సీపీఎం జిల్లా కమిటి సభ్యులు నాంపల్లి చంద్రమౌళి



**నాంపల్లి,మార్చి 26(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను,రోడ్లను మరియు 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం భూ కబ్జా కోరని తక్షణమే రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు నమోదు చేసి పేదల ఇండ్ల స్థలాలకు వారి భూములు వారికి అప్పగించాలని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. భూ కబ్జా కోరును అరెస్టు చేయకుండా ఇళ్ల స్థలాల హక్కుదారులను అరెస్టు చేయడం సిగ్గుచేటని,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మరికొందరు నేతలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని మండల కమిటి తీవ్రంగా ఖండించింది.బుధవారం నాంపల్లి లో ఒక ప్రకటన విడుదల చేశారు.రామోజీ ఫిలింసిటీ వద్ద నాగన్పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 వ సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందన్నారు కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి,చుట్టూ గోడ నిర్మించిందన్నారు.

సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందన్నారు. రంగారెడ్డి జిల్లా అధికార యంత్రాంగం భూ కబ్జాదారుడైన రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యానికి అండగా నిలబడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

ఈ నేపథ్యంలో హక్కుదారులైన పేదలు వారికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేసిందన్నారు. మహిళలని చూడకుండా పోలీసులు దౌర్జన్యం చేశారని చెప్పారు ఈ నిర్బంధకాండము తీవ్రంగా ఖండిస్తుందన్నారు అరెస్టు చేసిన. నాయకులందరిని తక్షణమే భేషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రామోజీ సంస్థపై కేసులు నమోదు చేయాలని, పేద ప్రజలకు తమ ఇంటి స్థలాలను అప్పగించి,అక్కడే నివాసం ఉండే విధంగా ఇండ్లు నిర్మించుకోవడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్,సైదులు,వేలాద్రి, రాములు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో తై బజార్ బహిరంగ వేలం

**వలిగొండ,మార్చి 26(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్ర ములో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బుధవారం రోజున నిర్వహించిన గ్రామసభలో 2025 మరియు 2026 సంవత్సరమునకు గాను తై బజార్ కబేలా బహిరంగ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన పల్చం రాజు 2,78,500 పాట పాడి వేలం దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రత్యేక అధికారి సందీప్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి కేదారేశ్వర్,కార్యదర్శి నాగరాజు బాబు కూర శ్రీనివాస్ మారగొని శ్రీనివాస్,బత్తిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుదారులకు గుడ్‌న్యూస్.

**ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి పథకం.**



**బంట్వారం మార్చి 26 (ప్రజాక్షేత్రం ):**తెలంగాణలో రేషన్ కార్డు వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపిందని, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పండుగ రోజు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోందిదాని రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఒక్కొక్కరికీ 6 కిలోల సన్న బియ్యం ఇవ్వనున్నారు. అయితే వానాకాలం సీజన్ నుంచి సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తోంది. ఇలా వచ్చిన వడ్లను రైస్ మిల్లుల్లో మరాడించగా 8 లక్షల టన్నుల సన్నబియ్యం వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాలు చెబుతున్నాయని. ఇవి జిల్లాల్లోని గోదాముల్లో ఉన్నాయి. అక్కడ నుంచి మండల స్థాయి స్టాక్ పాయింట్లకు.తర్వాత రేషన్ దుకాణాలకు బియ్యం చేరనున్నాయని వెల్లడించారు.

# సంఘం అంటే ఆసరా సంఘం అంటే ఒక భరోసా



**ఖమ్మం,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**ఖమ్మం టౌన్ శాశ్వత సభ్యుడు కోలా రామారావు ఆనారోగ్య సమస్యల కారణంగా గత కొన్ని రోజులుగా నడవలేని పరిస్థితిలో ఉండటం వలన వారి యొక్క ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర సంఘం నుంచి పదివేల రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ చేతులమీదుగా చెక్కును అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చావా సంపత్,ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్ మరియు ఖమ్మం టౌన్ కోశాధికారి రంజిత్ పాల్గొన్నారు.

# నక్కలపల్లి నుండి వెంకటాపూర్ రోడ్డుకు బ్లాక్టాప్ పనులు

**మొయినాబాద్,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**మండలంలోని నక్కలపల్లి గ్రామం నుండి వెంకటాపూర్ రహదారి అధ్వనస్థితిలో ఉన్నందున వాహనాదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసేవారు. ఇన్ని రోజులు వాహనాలు వెళ్ళటానికి చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి.ఈ రోజు బ్లాక్టాప్ రోడ్ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అంజయ్య గౌడ్, మల్లారెడ్డి,కొండా నర్సింలు గౌడ్,మసుల జీవన్, మల్లాపురం అరవింద్, వెంకటేష్,సంగి రాజు,కొండా మనోహర్ గౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలపై కొనసాగుతున్న సస్పెన్స్..!!

**పెద్దపల్లి బ్యూరో,మార్చి26(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది.గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెలా వడ్డీలు కట్టడానికే కోట్లాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఓ వైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. మరోవైపు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తే పోటీ చేద్దామని ఆశించిన వారికి నిరాశే మిగులుతుంది. గత సర్పంచులకు ఒక్కొక్కరికి దాదాపుగా 20 నుంచి 50 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయన్న ప్రచారం నేపథ్యంలో ప్రస్తుతం లక్షలు ఖర్చు చేసి పోటీ చేయడానికి అభ్యర్థులు వెనుకంజ వేస్తున్నారన్న టాక్ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ముందుకు వస్తారా.. లేక వెనుకంజ వేస్తారా అనే సందిగ్ధం నెలకొంది.

**ఇదిగో.. అదిగో అంటూ ఊరిస్తున్న పంచాయతీ ఎన్నికలు...**

పంచాయతీల్లో పాలన ముగిసిన 13 నెలలు పూర్తవుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం తో పోటీలో ఉంటామని ఆశలు పెట్టుకున్న ఆశావహులు ఆలస్యం అవుతుండడం, ప్రస్తుత పరిస్థితులను బట్టి కాస్త వెనుకంజ వేస్తున్నట్టుగా అర్థమవుతుంది. అంతేకాకుండా గతంలో పనిచేసిన సర్పంచులు ఆయా గ్రామాల్లో చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న నూతన పంచాయతీ పాలకవర్గాలకు కూడా నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో పోటీకి వెనుకంజ వేయడానికి ఇదో కారణంగా కూడా అనుకుంటున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పోటీ చేసి తీరా గెలిచాక ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏంటి..? అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కో సర్పంచ్ సుమారు 20 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. బిల్లుల కోసం అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగితే ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందని, ప్రస్తుతం బిల్లులు ఇచ్చే పరిస్థితి లేదని ముఖం ముందే చెబుతుండడంతో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి



చాలామంది వెనకడుగు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

**గ్రామాల్లో పడకేసిన పాలన...**

గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో ముందుండే సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో పాలన పడకేసింది. ప్రజలు ఏదైనా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటే స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల అవసరం చాలా ఉంటుంది. అయితే వార్డు సభ్యుల నుంచి మొదలుకొని జడ్పీ చైర్మన్ వరకు కూడా ఎవరు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వారు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పట్టించుకునే వారే లేరని ఆవేదన..**

పంచాయతీ ఎన్నికల్లో పోటీ విషయం పక్కన పెడితే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటున్నారని కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర వేదనకు గురవుతున్నారన్న ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి




పాలైనా బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని విడిచి వెళ్ళలేదు. అయినా వారిని ఏకతాటిపైకి తెచ్చి దూరం కాకుండా చేసుకోవడంలో ముఖ్య నాయకులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే పరిస్థితి ఉందని, బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని కిందిస్థాయి క్యాడర్ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో ధైర్యంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఉందన్న భావన కిందిస్థాయి క్యాడర్ లో ఉందన్న ప్రచారం సాగుతోంది.

**అభివృద్ధికి నిధులు వచ్చేనా...**

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ప్పటికీ గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తాయో... రావో.. అనే సందిగ్ధంలో ఆశావాహులు ఉన్నారు. పోటీ చేసి గెలుపొందాక తీరా ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే ప్రజల వద్ద తమ పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితులే ప్రభుత్వం వద్ద ఉంటే నిధులు వస్తాయనే గ్యారెంటీ లేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటుమొదలైంది:బిజెపి

**చండూరు,మార్చి 26(ప్రజాక్షేత్రం):**2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అమలు చేయనందున నేడు మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి,యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి,జిల్లా నాయకులు ఏనుగు వెంకట్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు వరికుప్పల గిరి, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు గుండెల యాదగిరి,బూత్ అధ్యక్షులు నీలకంఠం నగేష్,కాటం ఆంజనేయులు,నాయకులు నరాల ఆంజనేయులు,గోళ్ళూరి శేఖర్, నాంపల్లి నరేష్, కాటం అశోక్,ముంత ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యేలు రామచందర్ నాయక్,బాలు నాయక్,మాలోత్ రాందాస్



**ఖమ్మం,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వవిప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, ఎమ్మెల్యేలు బాలు నాయక్ , మాలోత్ రాందాస్ సహా పలువురు నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో తమ లంబాడీ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుతూ రాసిన లేఖను సీఎంకు అందించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న లంబాడీ సామాజిక వర్గం గత ఎన్నికల్లో పూర్తిగా కాంగ్రెస్ కు అండగా నిలచిందని ప్రస్తావించారు.32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ లంబాడీల అభివృద్ధికి సహకరిస్తుందని ఆశిస్తున్నామని వారు అన్నారు.మంత్రి వర్గ విస్తరణలో లంబాడీలకు స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లకు కూడా లేఖ రాశామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు.

## జాబ్ అధ్యక్షులు సింగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు

**హాజరైన ప్రముఖులు,**
**జర్నలిస్టు కుటుంబాలు.**

**విశాఖపట్నం,మార్చి 26(ప్రజాక్షేత్రం):**జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విశాఖ యూనిటీ ఆధ్వర్యంలో విశాఖ బీవీకే కాలేజ్ ఎదురుగా పౌర గ్రంధాలయంలో బుధవారం ఉదయం అత్యంత ఘనంగా ఉగాది వేడుకలు జరిగాయి. యూనియన్ అధ్యక్షులు సింగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు వేడుకలు ప్రారంభమయ్యాయి. యూనియన్ గౌర అధ్యక్షుడు జీవీకే అప్పలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని యూనియన్ యొక్క కార్యక్రమాలను,నియమ నిబంధనలను తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు మరియు సినీ నిర్మాత డాక్టర్ కంచర్ల అచ్యుత రావు విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఏ యూనియన్ లో ఉన్నప్పటికీ వారికి ఆపదలో ఆదుకోవడమే తన కర్తవ్యం అని ప్రతి విలేకరి క్షేమంగా ఉండటమే తనుజయంగా పెట్టుకున్నానని వివరించారు వారికి ఆర్థికంగా సామాజికంగా అన్ని విధాల తోడుంటానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా జాప్ యూనియన్ సభ్యులకు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించామని వివరించారు మరియు కార్యక్రమం సందర్భంగా 300 మందికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు రాబోవు కాలంలో జర్నలిస్టులకు ప్రతినెల ఇన్కమ్ ఉండేటట్లు చూస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మరొక ముఖ్యఅతిథిగా పాల్గొన్నా లక్ష్మీ గాయత్రి అధినేత డాక్టర్ కె.వి రాంకుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎవరైనా ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదురైనప్పుడు వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఉచితంగా వారికి వైద్యం అందించడమే కాకుండా తమ ఆసుపత్రిలో రూమ్స్ ఉచితంగా ప్రొవైడ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ' భగవాన్ మనిషి రూపేనా' అనే విధంగా జర్నలిస్టులకు అన్ని విధముల ఆదుకుంటున్న డాక్టర్ కంచర్ల అచ్యుత్ రావు డాక్టర్ కేవీ రామకుమార్ లకు యూనియన్ తరపు నుంచి పాదభివందనాలు తెలియజేస్తూ మనస్ఫూర్తిగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సభా అధ్యక్షత వహించిన యూనియన్ సిరికినాయుడు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కీర్తన మాట్లాడుతూ సహాయం అనే పదానికి విలువ కట్టలేమని జర్నలిస్టుల ను ఆదుకుంటున్న మహానుభావులకు సత్తకోటి వందనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా కార్యవర్గ సభ్యులకు ఒక్కొక్కరికి ముఖ్య అతిథులు చెప్పినదిగా సన్మాన కార్యక్రమం జరిగింది అనంతరం ముఖ్య అతిథులకు యూనియన్ సభ్యుల చేతుల మీదుగా వారికి సన్మానం చేశారు. అనంతరం యూనియన్ సభ్యులందరికీ ఉగాది కానుకలు సుమారు 300 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మాజీ అధ్యక్షులు సుంకర సూర్యం చిన్న పత్రిక అధ్యక్షులు మనభూమి సత్యనారాయణ లకు యూనియన్ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎలమంచిలి ఆదినారాయణ కనకరాజు కార్యదర్శులు రామకృష్ణ వడ్డాది వెంకటేష్ గురుపట్టి శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాపర్తి జాయింట్ సెక్రెటరీ కనకారావు ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఈశ్వర్ పవన్ మరియు కుటుంబ సభ్యులు సుమారు 300 మంది పాల్గొన్నారు.






## మొగ్గయ్య గూడెం తండాలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి

- మొగ్గయ్య గూడెం తండాలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి
- కాలం తెచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువే.
- దోచుకోవడం.. పంచుకోవడం.. దాచుకోవడం..
- ఈమూడే కాంగ్రెస్ సిద్ధాంతాలు..

**చివ్వేంల,మార్చి 26(ప్రజాక్షేత్రం):**వేలాది మంది రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.

బుధవారం,చివ్వేంల మండలం మొగ్గయ్య గూడెం తండాలో మాజీమంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎండిన పంటపొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కాలం తెచ్చిన కరువు కాదని ముమ్మాటికీ ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువేనని, రైతుల ఉసురు తీస్తూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. దోచుకోవడం,పంచుకోవడం, దాచుకోవడం ఈమూడే కాంగ్రెస్ సిద్ధాంతాలని పదేండ్లు ప్రశాంతంగా ఉన్న రైతాంగాన్ని మళ్ళీ కన్నీళ్ల పాలుచేసిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, పొట్టకొచ్చిన పంటలను నీళ్ళులేక పశువులకు అమ్ముకునే పరిస్థితొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏడాదిన్నర కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో నిర్లక్ష్యంగా ఉందని తెలియజేశారు. కాళేశ్వరం ప్రారంభించిన తర్వాత ఒక్క ఎకరం కూడా ఎండిపోలేదని తెలిపారు.కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రెండుసార్లు యాసంగి పంటలు ఎండిపోయాయని కాళేశ్వరం కాకుండా ఎస్సారెస్పీ నీళ్లే అయితే ఇప్పుడు పంటలు ఎందుకు ఎండుతున్నాయో మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మళ్ళీ కాళేశ్వరం మాకు అప్పగిస్తే ఒక్క ఎకరం ఎండిపోకుండా చూస్తామని, రైతుల కన్నీళ్లు తుడుస్తామని తెలిపారు. ఎండిపోయిన పంట పొలాల గురించి రైతన్నల కష్టాల గురించి ఏఒక్క మంత్రి కూడా మాట్లాడకపోవడం సిగ్గుచేటని దావతుకు పోవడానికి హెలికాప్టర్ దొరుకుతున్నాయి. కానీ ఎండిన పొలాలు పరిశీలించడానికి సమయం దొరకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందన్నారు.సన్న బియ్యం అందించడానికి కాకుండా ఎండిన పొలాలను, రైతన్నల కష్టాలను ఎక్కిరించడానికి రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్నట్టుందని, రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ చేసిన మోసానికి రైతన్నలు కన్నీళ్లు పెడుతున్నారని తెలిపారు.

వేలాది మంది రైతులు ఇబ్బందులు పడుతుంటే కనీసం ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేక పోవడం సిగ్గుచేటు అన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో కూడా రైతాంగానికి చిన్న ఇబ్బంది కలగకుండా కెసిఆర్ నాయకత్వంలో అండగా నిలిచి ఆదుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని,కెసిఆర్ 10000 ఇస్తే మేము 15000 ఇస్తామని ఆశ పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని తెలిపారు.మంత్రులకు శాఖల గురించి అర్థం కాకపోతే కనీసం అధికారులను అడిగిన తెలుసుకుంటే మంచిదని హితువు పలికారు. కెసిఆర్ ముందుచూపుతో,అద్భుత ప్రణాళికతో రాష్ట్రాన్ని ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దాడు.మళ్లీ తెలంగాణలో ఆంధ్ర బానిసలుగా పాలన కొనసాగిస్తున్న దుస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక్క తడికైనా నీళ్లిస్తే కొంత మంది రైతన్నలు అప్పుల బారిన పడకుండా ఉంటారని స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.వారి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రౌతు నరసింహారావు,దారావత్ బాబు నాయక్,గుర్రం సత్యనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్య నాగు నాయక్,అనంతుల మధు,భూక్య వెంకన్న, వీరభద్రయ్య,ఉప్పలయ్య, భీమ్లా,పల్లేటి నాగయ్య, అనిల్ నాయక్,హాముడా,గుద్దేటి చిన వెంకన్న, నగేష్,అనిల్, దస్తగిరి,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్ లో ఇఫ్తార్ విందు.


**షాబాద్ మార్చ్ 26(ప్రజాక్షేత్రం):**షాబాద్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో బుధవారం రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరదానగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిమ్మనుల్ల శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలాపూర్ గ్రామంలో బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎండి జాఫర్, ఎండి సలీం, ఎండి అబ్బాస్, ఎండి నాయిద్, ఎండి బురాన్, ఈ ఎండి ఉస్మాన్, మంగలిశ్రీను, కృష్ణారెడ్డి, జి శ్రీనివాస్,



తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు అర్హత సాధించిన విద్యార్థులకు సన్మానం

**ఆర్మూర్,మార్చి 26(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండలం కల్లేడి గ్రామంలో నీ అవార్డు పార్క్ హైస్కూల్ విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయంకు ఎంపిక అయినట్లు పాఠశాల డైరెక్టర్ బాబురావు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు బుధవారం అభినందన సభ నిర్వహించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పాఠశాల యజమాన్యం,ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.




## బొబ్బిళ్ళ కనకయ్య లక్ష్మమ్మ 35వ వర్ధంతి సందర్భంగా అమ్మ నాన్న అనాధాశ్రమంలో అన్నదానం

**చౌటుప్పల్,మార్చి 26(ప్రజాక్షేత్రం):**చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బొబ్బిళ్ళ కనకయ్య లక్ష్మమ్మ 35వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు, కుమార్తెలు, మనవళ్లు మనవరాళ్లు చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో 600 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాన్న,అమ్మ 35వ వర్ధంతి సందర్భంగా అనాధలకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు.ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ కనకయ్య కుమారులు బొబ్బిళ్ళ శ్రీరాములు,బొబ్బిళ్ళ ధణేష్, బొబ్బిళ్ళ వెంకటేశం,బొబ్బిళ్ళ కాళేశ్వర్,బొబ్బిళ్ళ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆలూర్ లో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ సభ

**నిజామాబాద్,మార్చి 26(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండలకేంద్రంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఆలూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో కుల,మత,వర్గ భేదాలను విడనాడి,ఐక్యంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేసి ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డీసీఎంస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి,ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ నిజామాబాద్ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్ర మోహన్, ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర విజయ్, డేగ పోశెట్టి,జితేందర్, ముత్యం రెడ్డి, చిన్నయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజి సర్పంచులు, మాజి ఎంపిటిసి లు,కాంగ్రేస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు




## కేసీఆర్ ను కలిసిన జీవన్ రెడ్డి అనుచరుడు రాము

**నిజామాబాద్, మార్చి 26(ప్రజాక్షేత్రం):**తెలంగాణ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడు జోర్ పూర్ రాము గజ్వేల్ లోని ఎర్రవెల్లి లోగల కేసీఆర్ నివాసంలో కలిశారు.పుష్పగుచ్ఛం ఇచ్చి కేసీఆర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బంధం రవితేజ రోహిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజానికి ఆదర్శనీయం ధర్మ భిక్షం జీవితం..



## గ్రామాలలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి,మార్చి 26(ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం నాయబ్ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రైతులకు ఎండిన వరికి ఎకరానికి 30,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగానికి సాగునీరు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. గ్రామీణ సిపిఎం పోరుబాట సందర్భంగా చిట్టంపాడు లో ఉన్న తోళ్ల కారుఖాన పునర్ నిర్మించి భవనం నిర్మించాలని 30 కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని ఇప్పటికీ ఆ కుటుంబాలు తోళ్ళ కారుఖాన్న మీదనే ఆధారపడి బతుకుతున్నారని అన్నారు. కేతపల్లి గ్రామంలో ఇప్పటికీ బస్సు నోచుకోక వృద్ధులు విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు బస్సు సౌకర్యం కల్పించాలని తెలిపారు.గట్లమల్లేపల్లి గ్రామంలో ఆరు ఏడు సర్వేలో ఉన్న నాలుగు ఎకరాల ఇంటి స్థలం భూమిని ఇప్పటికైనా ప్రభుత్వం లేఔట్ తీసి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలకి కేటాయించాలని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. మేళ్ళవాయి గ్రామంలో గతంలో సిపిఎం పార్టీ ఆక్రమించి అర్హులకు ఇండ్లు కట్టుకున్నారు కానీ నేటికీ వాళ్లకు పట్టాలి ఇవ్వలేదు తక్షణమే పట్టాలు ఇవ్వాలని కోరారు.పస్నూరు నాంపల్లి పెద్దాపురం గ్రామాల్లో డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించాలని అన్నారు.ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి రేషన్ కార్డులు ఇండ్లు ఇళ్ల స్థలాలు వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్స్ పెండింగ్లో ఉన్నవి వెంటనే మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.అలాగే మండలంలో ఇప్పుడు వేసినటువంటి వరి పంట పూర్తిగా ఎండిపోయినది ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన వరి సేలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపోయారని గుర్తించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం,కొమ్ము లక్ష్మయ్య, పెరమండ్ల రాజు,దామేర రవి సైదులు,వెంకటయ్య,ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోకినేపల్లి గ్రామంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై అనంతరాములు



**ఖమ్మం,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో తోటమళ్ల సుకుమార్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తోటమల్ల గోవిందు జ్ఞాపకార్థంగా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.సోమవారం స్థానిక ఎస్సై అనంతరాములు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై అనంత రాములు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న ఈ వేసవిలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు.ఈ క్రమంలో తోటమళ్ల సుకుమార్ ని అభినందించారు. సుకుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులు, విద్యార్థులు,సామాన్య ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటమల్ల రమేష్,ఎస్ కే జిలానిమియా, ఎస్.కె నాగుల్ మీరా బీ.ఉపేందర్,ఏ వెంకటేష్ బాబు సాహెబ్ తోటమల్ల గురుమూర్తి,ఆశ వర్కర్స్, గ్రామ కార్యదర్శి పావని,మచ్చ సత్యం,గ్రామ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రం దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన, అధికారులు.




**షాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోనిది తాళ్లపల్లి హరిజనవాడలో,గ్రామాల్లో స్పెషలాఫీసర్ల పాలన శూన్యం, ఇస్తారాజ్యంగా సెక్రటరీలు, అనే శీర్షికకు మంగళవారం సెకరెటరీ స్పందించి మురుగు కాలువనుకు రోడ్లపై వెళ్లకుండా డ్రైనేజీ నిమిత్తం రెండు పైపులు తెప్పించి, జెసిబిసహాయంతో తాళ్లపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది సెక్రటరీ తదితరులు మురుగు కాలువలను పూడ్చేశారు, అదేవిధంగా తాళ్లపల్లి నుండి, నాగర్ కూడా వెళ్లే రహదారి పక్కన ఉన్న ముళ్ళ చెట్లను తొలగించారు, దీంతో గ్రామ పంచాయతీ సిబ్బందిని మరియు సెక్రెటరీ అజీమ్ ను మరియు నాగర్ గూడ కు వెళ్లే వారదారులు ఆర్టీసీ బస్సు బస్సు డ్రైవర్స్ హర్షం వ్యక్తం చేశారు ఇలాంటి పనులను మునుముందు ప్రజల దృష్టికి రాకుండా గ్రామ సెక్రెటరీ చొరవ చూపాలని ప్రజలు గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బందిని అభినందించారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం ధర్మోజీగూడెం వద్ద బుధవారం తెల్లవారుజామున జాతీయ రహదారి 65పై ఒక కంటైనర్ లారీ, రెండు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొన్న ప్రమాదంలో కనీసం 13 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ధర్మోజీగూడెం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుండి ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. కంటైనర్ లారీని ఢీకొట్టిన తర్వాత, ప్రైవేట్ ట్రావెల్ బస్సు మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఈ రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్నాయి. బస్సుల్లో ప్రయాణిస్తున్న దాదాపు 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం చౌటుప్పల్లోని ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికుల్లో ఎవరి పరిస్థితి విషమంగా లేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



**తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్**



**నారాయణపురం,మార్చి 26(ప్రజాక్షేత్రం):**
జీవితాన్ని అసమానతలు రూపుమాపేందుకు,పేదవర్గాల ఉద్ధరణ,సామాజిక న్యాయం కోసం అంకితం చేసిన మహనీయుడు సర్గీయ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం.ఆయన పోరాటం,నిస్వార్థ సమాజ సేవ నేటి రాజకీయ నాయకులకు,యువతకు గొప్ప స్ఫూర్తి పాఠం.26 మార్చి 14 వ వర్ధంతి సందర్భంగా జనగాం గ్రామంలో ధర్మభికం విగ్రహానికి తుర్క కాశా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ పూలమల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బడేసాబ్ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాణి ధర్మభిక్షం విద్యార్థి దశలోనే నిజాంను ఎదిరించిన ఆయన కమ్యూనిస్టు యోధుడిగా,రాజకీయ నేతగా అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నిజాం రాజ్యంలో రైతులు,కార్మికులపై జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు అని ఈ పోరాటంలో భాగంగా ఆయన ఐదున్నరేండ్లు జైలుశిక్ష అనుభవించారని కార్మికుల హక్కుల కోసం ధర్మభిక్షం అలుపెరగని పోరాటం చేశారనీ బడేసాబ్ అన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో లక్ష మంది కార్మికులతో చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు.వారికి కూలీ పెంపు,అందాల్సిన సౌలత్లు సాధించారు.అలాగే గీత కార్మికుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ గీత పనివార్ల సంఘాన్ని స్థాపించి గీత వృత్తిని శాస్త్రీయంగా డెవలప్ చేసి,తాటి,ఈత చెట్ల నీరా నుంచి చక్కెర,బెల్లం,చాక్లెట్లు, కూల్ డ్రింక్స్ వంటి ఉత్పత్తులను తయారు చేయాలని,వాటి ఉత్పత్తిని గ్రామీణ పరిశ్రమగా మార్చాలని కలలు కన్నారన్నారు.తాటి,ఈత చెట్లు ఎక్కుతూ కింది పడిపోయి చనిపోయిన, దివ్యాంగులుగా మారిన గీత కార్మికులకు ఎక్స్గ్రేషియా సాధించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారనీ అలాగే తెలుగు,ఉర్దూ,ఇంగ్లీష్,హిందీ భాషల్లో అద్భుతమైన వక్తగా పేరుగాంచిన ధర్మభిక్షం, స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో జర్నలిస్టుగా కూడా పనిచేశారనీ 'మీజాన్', 'రయ్యత్', 'గోల్కొండ' పత్రికలకు తన రచనలు అందించారన్నారు. నల్గొండ జిల్లా ప్రజలు ఆయనను మూడుసార్లు ఎమ్మెల్యేగా,ఎంపీగా గెలిపించారన్నారు.ధర్మభిక్షం ఆశయాలు సమానత్వ సిద్ధాంతం పై ఆధారపడి ఉన్నాయి అని అధికార వికేంద్రీకరణ ఉండాలనేది ఆయన ప్రధాన ఆశయం అని సమాజంలో ఆర్థిక,సామాజిక అసమానతలు ఉండకూడదని,సోదరభావం ఉండాలని భావించారన్నారు. రాజకీయ అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాలని, అది కొంతమంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదని ఆయన గట్టిగా నమ్మారని ఈ ఆశయాలే ఆయన్ను ప్రజలకు తమవాడిగా మార్చాయి. ఒక లీడర గా సమాజ సేవకుడిగా ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన నేటితరానికి ఒక గొప్ప మార్గదర్శి అని యువత,రాజకీయ నాయకులు,సమాజ సేవకులు కామ్రేడ్ ధర్మ భిక్షం ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందు ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,నారాయణపురం మండలం యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ పురపాలక సంఘం 2025–26 సంవత్సరమునకు గాను తైబజార్ వేలం పాట

**భీంగల్,మార్చి26(ప్రజాక్షేత్రం):**భీంగల్ పట్టణంలోని పురపాలక సంఘం 202526 సంవత్సరమునకు గాను తైబజార్ వేలం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్స్ అధ్యక్షతన మార్చి 26, బుధవారం రోజున ఉదయం 11 గంటలకు జరగవలసిన వేలంలో పోటీకి ఎవరు పాల్గొనందున ఇట్టి తైబజార్ వేలం (ప్రకటనను)వాయిదా వేయడం జరిగిందని,తిరిగి తైబజార్ వేలం ను మార్చి 28 శుక్రవారం ఉదయం 11 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలము నిర్వహించబడునని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ ఓ ప్రకటనలో తెలిపారు. తైబజార్ వేలంపాటలో పాల్గొనేవారు ధరవాత్తు 5 లక్షలు,సాల్వెన్సీ/వాల్యుయేషన్ సర్టిఫికెట్ 3 లక్షలు ఉంటుందని తెలిపారు.ఈ వేలములో పాల్గొనుటకు ధరావత్తు సొమ్మును కమీషనర్ పురపాలక సంఘం, భీంగల్ గారి పేరున డి.డి పేరున ఈనెల తేదీ 28 శుక్రవారం రోజున ఉదయం 10 గంటల లోపు సమర్పించవలెను అని తెలిపారు.అవసరమైన వివరములను సంబంధిత అధికారి నుండి ఆఫీసు వేళల్లో తీసుకోగలరని తెలిపారు.ధరావత్తు సొమ్ము నేరుగా స్వీకరించబడదు అని తెలిపారు.



**ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరు**

భీంగల్ పట్టణ ప్రజలు 202425 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను బకాయిలపై ఉన్న వడ్డీ ని 90 శాతము మాఫీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని కమీషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు పట్టణ ప్రజలు ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని కోరారు.

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

- **అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి.**
- **సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్.**




**శంకర్ పల్లి మార్చి 26(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో ని అతిథి గృహంలో బుధవారం సిపిఎం పార్టీ శంకర్ పల్లి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ హాజరై మాట్లాడుతూ కొండకల్ తండాలో గల సర్వేనెంబర్ 392లో 217 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్న అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం పై అసైన్మెంట్ చట్ట ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ సర్వే నంబర్ను నిషేధిత జాబితాలో పెట్టాలని అన్నారు. సర్వే నెంబర్ 363, 369,377,391లలో గల భూమిపై గిరిజనులు అనేక సంవత్సరాలు ఆధారపడి బతుకుతున్నారని ఈ భూమిని కొమ్మ విక్రమ్ రెడ్డి మరియు అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ అసైన్మెంట్ చట్టాన్ని తుంగలో తొక్కి దురాక్రమణ చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించిన పిటి భూముల పైన కూడా అపర్ణ కన్స్ట్రక్షన్ యాజమాన్యం కొమ్మ విక్రం రెడ్డి కలిసి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో భూములు కాజేయాలని చూస్తున్నారని అన్నారు. కాబట్టి వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, అపర్ణ డెవలపర్స్ యాజమాన్యం, కొమ్మ విక్రం రెడ్డి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వేల మంది పేదవారితో అక్కడ గుడిసెలు వేసి పేదవారికి పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శంకర్ పల్లి మండల నాయకులు మల్లేష్, శ్రీనివాస్, రాములు, ఎల్లారెడ్డి, శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బంగారం దొంగలించిన మహిళా దొంగ అరెస్ట్.

- **100 గ్రాముల బంగారు ఆభరణాలు 28వేల నగదు స్వాధీనం.**
- **24 గంటల్లోనే నిందితురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు.**
- **వివరాలు వెల్లడించిన డీసీపీ కరుణాకర్.**

**పెద్దపల్లి,మార్చి26(ప్రజాక్షేత్రం):**పెద్దపల్లిలోని పైడబజార్లో ఒక బంగారు దుకాణంలో జరిగిన భారీ దొంగతనం కేసును పెద్దపల్లి పోలీసులు 24 గంటల్లో ఛేదించారు.నిందితురాలిని అరెస్టు చేసి,దొంగిలించబడిన బంగారు ఆభరణాలు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.బుధవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ వివరాలను వెల్లడించారు.మార్చి 24న రాత్రి పైడబజార్లోని దేవరకొండ కరుణాకర్ అనే వ్యక్తికి చెందిన బంగారు దుకాణంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి రూ.2.5 లక్షల విలువైన 100 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.40వేల నగదును దొంగిలించారని దుకాణ యజమాని కరుణాకర్ ఫిర్యాదు మేరకు పెద్దపల్లి ఎసీపీ జి.కృష్ణ యాదవ్ నేతృత్వంలో సీసీటీవీ ఫుటేజీలు,సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితురాలు లోకిని తిరుమల (38) అని గుర్తించామని,ఆమెను అరెస్టు చేసి 100 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.28 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ వెల్లడించారు.నిందితురాలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకుందని డీసీపీ తెలిపారు.పెద్దపల్లిలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల సహాయంతో నిందితురాలిని గుర్తించి అరెస్ట్ చేయగలిగామని డీసీపీ తెలిపారు .ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్,ఎస్సైలు జె.లక్ష్మణ్ రావు,బుద్దె మల్లేశం,ఏఎస్సై తిరుపతి,కానిస్టేబుళ్లు కె.ప్రభాకర్,ఎం.అనిల్ కుమార్,రాజు,రమేష్లను పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ అభినందించారు.





## టియుడబ్ల్యూజే మునుగోడు నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా నక్క శ్రీనివాస్



**నాంపల్లి,మార్చి 26(ప్రజాక్షేత్రం):**నాంపల్లి మండల పరిధిలోని దామర గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్ నాంపల్లి ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గా పనిచేస్తున్నాడు. బుదవారం చండూరు మండలంలో నిర్వహించిన నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షునిగా చండూర్ కు చెందిన రాపోల్ ప్రభాకర్ ఎన్నికగా,నంపల్లి కి చెందిన నక్క శ్రీనివాస్ ను మునుగోడు నియోజకవర్గం టియుడబ్ల్యూజే ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ,జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మద్య గేటు తెరిచినందుకు ధన్య వాదాలు తెలిపిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం,మార్చి 26 (ప్రజాక్షేత్రం):**ఖమ్మం మద్య గేటు ను తెరిచి నందుకు త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్ ధన్య వాదాలు తెలిపారు.ఈ మేరకు బుధవారం కమిటీ ఆధ్వర్యం లో గేటు ప్రాంతాన్ని పరిశీలించి రైల్వే ఏ.డి.ఎన్ రమేశ్ బాబు కు.బొకే.అందించారు. అదేవిధంగా డ్రైనేజీ సమస్య పై ఆయనతో చర్చించారు.అలాగే త్వరలోరైల్వే అధికారులతో,మున్సిపల్ కమీషనర్ తో కూడాచర్చిస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటు తెరవడం పట్ల ధన్య వాదాలు తెలిపారు.దీనికి కృషి చేసిన రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లకు,సిపిఎం,సిపిఐ,టిడిపి, బీజేపీ నాయకులకు,ఛాంబర్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆర్ యు బి ని నిర్మించాలని కోరారు.అప్పుడే సమస్య శాశ్వతంగా పరిష్కరించ బడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చాంబర్ అఫ్ కామర్స్ అధ్యక్ష,ప్రధాన కార్య దర్శులు చిన్ని కృష్ణా రావు, మెంతుల శ్రీశైలం,వ్యాపార వర్గాల బాధ్యులు కాళ్ళ పాపారావు,మన్నెం కృష్ణ,కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్,యల్లంపల్లి వెంకట్రావు,సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,యర్రా శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,రవి నాయక్ ,పాలడుగు పాపారావు,బొజెడ్ల రామ్మోహన్ ,పెనుగొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కోనపురి సాంబశివుడు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వలిగొండ జర్నలిస్టులు

**వలిగొండ,మార్చి 26(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలోని దాసిరెడ్డిగూడెంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు తెలంగాణ ఉద్యమ నాయకులు కోనపురి సాంబశివుడు 14వ వర్ధంతి సందర్భంగా దాసి రెడ్డిగూడెంలో,ఆంధ్రజ్యోతి శ్రీనివాస్,ఆంధ్రప్రభ పడమటి దామోదర్ రెడ్డి,సూర్య వల్లి వీ 5 న్యూస్,ప్రజా గొంతుక, సంగిశెట్టి క్రిస్టఫర్,ఘనంగా నివాళులు అర్పించారు.




# మాదిగ అమర వీరుల త్యాగం,మందకృష్ణమాదిగ గారి పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ బిల్లు.

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం...
- ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కె,మల్లికార్జున్ మాదిగ
- ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ

**వికారాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీ ఎస్ ఎన్నో పోరాటాలు చేసి, ఎస్సీ లోని 59 ఉప కులాలకు విద్య,ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ, రంగాల్లో సామన అవకాశాలు దక్కాలని దండోరా ఉద్యమ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నాయత్వములో అనేక పోరాటాలు చేసి,అనేక మంది మాదిగ యువకులు తమ ఆకాంక్ష నెరవేరడం కోసం తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి అసువులు బాసరని వారి త్యాగం, పోరాటం, వల్లే నేడు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో రావడం జరిగిందని, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పోరాట పటిమే వర్గీకరణ బిల్లుకు నాంది అని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కె,మల్లికార్జున్ మాదిగ కొనియాడారు పోరాటం లేకపోతే, వర్గీకరణ కళ సాకారం అయ్యేది కాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లు తేవడం మంచిదే దాన్ని స్వాగతిస్తున్నాం కానీ, వర్గీకరణ బిల్లు రాక ముందే బీఎస్సీ, గ్రూప్1,2,3 హాస్టల్ వార్డెన్ పోస్తుల, లాంటి అనేక ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేసి, నియామకాలను చేపట్టడం అంటే, మాదిగలకి తీరని అన్యాయం, మాటిచ్చి మరి మోసం చేయడమే అవుతుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, మాదిగలకు ఉప కులాలకు, వర్గీకరణ బిల్లు తెచ్చినట్టే తెచ్చి, మాదిగలకు కొబ్బేరా చిప్పలో కొబ్బరి తీసేసి చిప్పను మాచేతిలో పెట్టాడమేనని అన్నారు. కాంగ్రెస్ మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేశామని గొప్పలు చెపుతూ నియామకాలు చేపట్టి తీరని అన్యాయం చేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు, ఇది మాదిగ ప్రజలు అర్థం చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆధారాలతో సహా మాదిగ మరియు ఉప కులాల ప్రజలకి వివరించి చెప్తామని, తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 40లక్షల జనాభా కలిగిన మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మాదిగ మంత్రి, కూడా లేరని, అన్ని రకాలుగా, మాదిగలను అణచివేస్తున్న, ఈ ప్రభుత్వ కుట్రను బట్టబయలు చేస్తామని చెప్పారు. అనంతరం మందకృష్ణమాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి దాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పెద్దెముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, ఉప అధ్యక్షుడు కోడి కృష్ణ మాదిగ, అధికార ప్రతినిధి హరిశుదన్ మాదిగ, దాసరి నర్సింలు, మండల నాయకులు

రవి మాదిగ, మహేందర్ మాదిగ, శ్రీను మాదిగ, అశోక్, బిమప్ప, రత్నమ్మ, రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ ఇలాకాలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా : పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్, మార్చి 26(ప్రజాక్షేత్రం):** సీఎం రేవంత్‌రెడ్డి తన గురువైన ఏపీ సీఎం చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ఆంధ్రాకు నీటిని తరలిస్తున్న కారణంగానే తెలంగాణలో నీటి సమస్య ఏర్పడిందని, తద్వారానే ప్రజలు తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తిందని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం కొడంగల్ విచ్చేసిన ఆయన మధుసూధన్‌రెడ్డి అడ్వకేట్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి వైఖరి కారణంగానే తెలంగాణ ప్రజలు తాగు, సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. రిజర్వాయర్ల నిర్మాణం పనులు పూర్తి చేస్తే నీటి ఇబ్బందులు తలెత్తి ఉండేవి కావని పేర్కొన్నారు. గతంలోని కేసీఆర్ పాలనలో 10 సంవత్సరాలు ప్రజలు ఎటువంటి తాగు, సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనలేదని, సంతోషంగా వ్యవసాయం చేసుకోవడం జరిగిందన్నారు. మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కకుండా.. ఇంటి వద్ద మిషన్ భగీరథ నీటిని అందుకున్నట్లు పేర్కొన్నారు. గత పది సంవత్సరాల కంటే ఈ సారి అధికంగా వర్షాలు కురిశాయని, నీటిని కాపాడుకునే చర్యలు చేపట్టని కారణంగానే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నట్లు పేర్కొన్నారు. గతంలోని బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ పరిధిలో చెక్‌డ్యాంల నిర్మాణం, చెరువులు, కుంటల్లో నీటినిల్వలు పూర్తి స్థాయిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం వల్ల పంట పొలాలకు పుష్కలంగా నీళ్లు అందినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండటం వల్ల ఎక్కడి పంటలు అక్కడే ఎండిపోతున్నాయని, గత రెండు రోజుల క్రితం కురిసిన ఈదురుగాలులతో వడగండ్ల వర్షం కురిసి రైతులకు అపార నష్టాన్ని మిగిల్చినట్లు తెలిపారు. రైతుల నష్టాన్ని గుర్తించే విధంగా వ్యవసాయాధికారులచే సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు రైతులకు అందకపోవడం వల్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

నియోజకవర్గంలోని కోస్గి మండలం చంద్రవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మార్చి 31 నాటికి రైతు భరోసా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో కేవలం ఉచిత బస్సు అమలు తప్ప మరే ఇతర పథకాలు అమలు కావడం లేదన్నారు. అధికారాన్ని దక్కించుకోవడానికి ఎన్నికల్లో నోటికి వచ్చిందల్లా మాట్లాడి.. ప్రజలను రేవంత్ ఓటు బ్యాంకులా వాడుకొన్నట్లు ఆరోపించారు. ప్రస్తుతం హామీలు అమలు చేసే పరిస్థితి లేదని సీఎం చేతులెత్తేయడం విడ్డూరంగా ఉందన్నారు. పథకాల మాట దేవుడరుగు కానీ ప్రస్తుతం రంజాన్ పండుగ సందర్భంగా పేద మైనారిటీ సోదరులకు అందించాల్సిన దుస్తులు, ఇఫ్తార్ విందు మాట కూడా ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. గతంలో కేసీఆర్ హయాంలో ప్రతి పండుగకు ప్రతి వర్గానికి పండుగ కంటే ముందుగానే సంక్షేమ ఫలాలు అందేవని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణాలపై కొరడా ఝులిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.. కానీ సొంత నియోజకవర్గంలో యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా దందాలు, భూ దందాలు కొనసాగుతున్నట్లు ఆరోపించారు. ఇసుక రవాణా ఎవరి ఆధీనంలో జరుగుతున్నాయో సీఎంనే సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. చెరువులు, చెక్‌డ్యాంలలో ఇసుకను తోడేస్తున్న కారణంగా భూమిలో నీటి నిల్వలు రోజు రోజుకు పడిపోతున్నాయని, కాబట్టే వేసవి ముదరక ముందే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నట్లు పేర్కొన్నారు. సొంత నియోజకవర్గంలోని సీఎం ఆదేశాలు జారీ కాకపోవగడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.

ప్రశ్నిస్తే అరెస్టులు, కేసుల వంటి పాలన సీఎం ఇలాఖాలో కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.సీఎం నియోజకవర్గానికి వచ్చేన ప్రతి సమయంలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి ఇబ్బందులకు పాలు పడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అసెంబ్లీలో ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెషన్‌ను నిరసిస్తూ దౌల్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టి బొమ్మ దహనం చేస్తే కేసులు పెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు కూడా కేసీఆర్, కేటీఆర్‌ల దిష్టి బొమ్మలను దహనం చేస్తే వారిపై కేసు పెట్టాలని పిటిషన్ దాఖలు చేస్తే కేసులు బనాయించడం లేదన్నారు. సీఎం ఎందుకింత వివక్షతను చూపుతున్నాడని, బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. కొడంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, అక్రమ ఇసుక దందాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు మధుసూధన్‌రెడ్డి అడ్వకేట్, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రావు యాదవ్, కోట్ల యాదగిరి, నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్మదాకిష్టప్ప, రమేష్‌బాబు, నవాజోద్దిన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కోసం ఉత్తమ్, హోం కోసం మల్లు పట్టు!

# ఇప్పటికి ఖరారైన ఆ నలుగురూ వీరే!

- సురేఖ నుంచి అటవీ శాఖ తొలగింపు?
- ఇండస్ట్రీస్ కోసం వివేక్ వల!
- మైనారిటీ మంత్రిగా అమేర్?
- మొత్తంగా నలుగురి పేర్లు ఇప్పటికి ఫైనల్?



**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):** తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు మరికొద్ది రోజులే సమయం ఉండటంతో మంత్రులు తమకు కావాల్సిన శాఖల కోసం ఆరాటపడుతున్నారు. కొత్త శాఖల కోసం తమతమ స్థాయిల్లో అధిష్ఠానం వద్ద పైరవీలు చేసుకుంటున్నారు. శాఖల కేటాయింపులు, మార్పులను ఢిల్లీ పెద్దలే చూస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం ప్రకారం ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, జీ వివేక్ వెంకటస్వామి, పీ సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ అమేర్ అలీఖాన్ పేర్లు దాదాపు ఖరారయ్యాయని అంటున్నారు.

**పౌర సరఫరాలొద్దు.. రెవెన్యూ ఇవ్వండి!**

తన నుంచి పౌర సరఫరాల శాఖ తొలగించి రెవెన్యూ శాఖను కేటాయించాలని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్టీ పెద్దలకు వినతి చేశారని తెలుస్తున్నది. ప్రభుత్వానికి, పార్టీకి పేరు తెచ్చేలా పనిచేస్తానని కూడా చెప్పారట. ఒక వేళ రెవెన్యూ ఇవ్వని పక్షంలో ఆర్థిక శాఖనైనా అప్పగించాలని కోరినట్టు తెలుస్తున్నది. హోం శాఖను ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చూస్తున్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా హోం, విద్యా శాఖలను కొత్తగా చేరే వారు లేదా ఉన్నవారిలో ఎవరికైనా ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇప్పటి వరకు హోం శాఖ ముఖ్యమంత్రి వద్దే ఉండటంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఇబ్బంది రాలేదు. మరో మంత్రికి ఇస్తే ప్రొటోకాల్ పరంగా తనకు అంతగా ప్రాధాన్యం ఉండదని భావించిన మల్లు అప్రమత్తమయ్యారని తెలుస్తున్నది. విద్యుత్ శాఖ స్థానంలో తనకు హోం కేటాయించాలని అధిష్ఠానం వద్ద పట్టుబట్టినట్టు చెబుతున్నారు. తన వినతిని పార్టీ పెద్దలు మన్నిస్తే ప్రొటోకాల్ పరంగా సీఎంతో సమానంగా ఉంటుందనే ధీమాతో ఉన్నట్లు ఆయన సిబ్బంది గుసగుసలాడుతున్నారు. సచివాలయంలో కానీ, బయట కానీ ముఖ్యమంత్రికి ఏ విధమైన ప్రొటోకాల్ ఉంటుందో.. అదే తరహాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు సైతం ఉన్నాయి. సచివాలయంలో ఆయన చాంబర్ ముందు బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రికి నలుగురు పౌర సంబంధాల అధికారులు ఉండగా మల్లు భట్టికి ఇద్దరు ఉన్నారు. ముఖ్యమంత్రి చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (సీపీఆర్వో)కు ఏ విధమైన హోదా ఉందో అదే హోదాను డిప్యూటీ సీఎం వద్ద పనిచేసే ఇద్దరిలో ఒకరికి కల్పించారు.

**పొంగులేటి నుంచి రెవెన్యూ తొలగింపు?**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖతో పాటు గృహ నిర్మాణం, పౌర సంబంధాల శాఖలను పర్యవేక్షిస్తున్నారు. పదహారు నెలల కాలంలో రెవెన్యూ శాఖను పూర్తిగా బదనాం చేశారనే అపవాదును కాంగ్రెస్ ప్రభుత్వం మూటగట్టుకున్నది. అంతర్గతంగా పెద్ద పెత్తున వివాదాస్పద భూములను సరిచేస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. వివాదాస్పద భూముల బదలాయింపులో వందల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని, బయటకు పొక్కకుండా సర్దుబాటు చేస్తున్నారని గాంధీ భవన్ వర్గాలే కోడై కూస్తున్నాయి. ఆయన ఉన్నంత వరకు చాంబర్‌లోకి అడుగు పెట్టేది లేదని, అవసరమైతే మీ వద్దకు వస్తామని ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కొద్ది రోజుల క్రితం స్పష్టం చేశారని విశ్వసనీయ సమాచారం. తమకు తెలియకుండా భూ వివాదాలను చక్కబెడుతున్నారని, ఆ పని పూర్తి అయిన తరువాతే తమకు తెలుస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారని అంటున్నారు. ఇలా తమ ప్రత్యర్థులకు సాయం చేస్తే, వచ్చే ఎన్నికల్లో ఎలా గెలుపొందుతామని ముఖ్యమంత్రి వద్దే ప్రశ్నించినట్టు చర్చ జరుగుతోంది. అధిష్ఠానం కూడా పొంగులేటి నుంచి రెవెన్యూ శాఖను మార్చాలని నిర్ణయం తీసుకుందని అంటున్నారు.

**దేవాదాయానికే కొండా పరిమితం?**

కొండా సురేఖ నుంచి అటవీ శాఖను తప్పించి, దేవాదాయ శాఖకు పరిమితం చేయవచ్చని తెలిసింది. పనితీరు బాగా లేదని శాఖను కుదిస్తున్నారని, వాస్తవానికి అది కాదని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి డీ శ్రీధర్ బాబు నుంచి పరిశ్రమల శాఖను తొలగించనున్నారని అంచనా. ఆ శాఖను కొత్తగా మంత్రివర్గంలో చేరే జీ వివేక్ వెంకటస్వామికి ఇచ్చే పరిస్థితులు కన్పిస్తున్నాయని చెబుతున్నారు.

**విస్తరణపై మాదిగల మండిపాటు**

మంత్రివర్గ విస్తరణపై మాదిగ కులం ఎమ్మెల్యేలు భగ్గుమంటున్నారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో అసలైన మాదిగలు లేరని, అధికారంలోకి తెచ్చిన పాపానికి తమ కులానికి అన్యాయం చేస్తారా? అంటూ మండిపడుతున్నారు. మాదిగ కులానికి చెందిన ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కవ్వంపల్లి లక్ష్మీనారాయణ, తోట లక్ష్మీకాంత రావు, కాలే యాదయ్య.. పార్టీ పెద్దలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేకు ఈ విషయంలో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో 37 లక్షల మంది మాదిగలు ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క మాదిగకు కూడా సీటు ఇవ్వలేదని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో అసలైన మాదిగ ఎమ్మెల్యేకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

**లంబాడాలను విస్మరిస్తారా?**

మంత్రివర్గంలో లంబాడాలు ఒక్కరు కూడా లేరని, ఎస్టీలో గెలిచిన ఎమ్మెల్యేల్లో అత్యధికం లంబాడాలే ఉన్నారని ఆ కులం ఎమ్మెల్యేలు ఢిల్లీలోని పార్టీ ముఖ్యులకు ఫిర్యాదు చేశారు. వచ్చే నెల 3న చేపట్టే విస్తరణలో లంబాడాలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లలో లంబాడాలు ఉన్న నియోజకవర్గాల్లోనే పార్టీ గెలుపొందిందని ఆ లేఖలో వివరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో విస్తరణలో మార్పులు ఉంటాయా లేదా అనేది కాంగ్రెస్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కలిసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఐక్య కార్యచరణ కమిటీ బృందం




**శేరిలింగంపల్లి మార్చి 26(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణకు, తాము చేస్తున్న పోరాటానికి తమ మద్దతు తెలియజేసి భూములను రక్షించేందుకు సహకారం అందించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని విద్యార్థులు కోరారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ యూనివర్శిటీ చెందిన కంచె భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం, వృక్షజాలం నశించి, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఇప్పటికీ యూనివర్శిటీ భూములను యూనివర్శిటీకి చెందినవిగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్స్ చేయించలేదని వారికి చెందిన భూములను వారికే అప్పజెప్పాలని కోరారు. నాడు చంద్రబాబు ప్రభుత్వం భారత్ స్పోర్ట్స్ సంస్థకు కేటాయించిన ఈ 400 ఎకరాలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందని కానీ నేడు అదే కాంగ్రెస్ మళ్ళీ విక్రయించాలని చూస్తోందని అన్నారు. యూనివర్శిటీలో విక్రయాలు చేయడం లేదని అసెంబ్లీలో మంత్ర శ్రీధర్ బాబు ప్రకటన చేసిన అక్కడ విక్రయించాలనుకుంటున్న భూములకు కనెక్ట్ చేస్తూ టెండర్లు పిలిచి రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. తక్షణమే నిర్మాణాలు నిలుపుదల చేయాలని అన్నారు. విద్యార్థులు పోరాటానికి తమ మద్దతు ఉంటుందని అఖిల భారత స్థాయిలో తమ పార్టీ ఎం.పి.లతో కేంద్ర మంత్రులు దృష్టికి ఈ సమస్యను తీసుకుని వెళ్తామని తెలిపారు. విద్యార్థులు వెనక్కి తిరిగి చూడకుండా తమ పోరాటాన్ని భవిష్యత్ తరాలకు ఈ భూములు దక్కేందుకు పోరాటాని కోనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ ఆందోళనను దేశంలోని అన్ని యూనివర్సిటీలకు విస్తరిస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన స్నేహితుడికి ఆర్థిక సాయం.



**పెద్దపల్లి,మార్చి26(ప్రజాక్షేత్రం):** తమతో పదవ తరగతి చదువుకున్న స్నేహితుడు ఇటీవల రోడ్డు ప్రమాదనికి గురైన విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు బాసటగా నిలిచారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 1999 2000 ఎస్ఎస్ సి విద్యార్థి బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు.ఈ ప్రమాదంలో అతడు కుడి కాలు కోల్పోగా,స్పందించిన రాజశేఖర్ తోటి స్నేహితులు బుధవారం రూ.18వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా రాజశేఖర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటు మనోధైర్యాన్ని కల్పించారు.శేఖర్ ను కలిసిన వారిలో జాలిగం రమేష్,పెద్దవేన రాజు,ఎండీ అహ్మద్ పాషా,తనుగుల నవీన్,నాగుల మల్యాల కిషన్,కోట లింగమూర్తి లు ఉన్నారు.

# జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం మార్చి 26(ప్రజాక్షేత్రం):** మనం ఎన్నుకున్న రంగంలో అత్యున్నత స్థాయికి ఎదగడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తనికెళ్ళలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళల పట్ల చిన్న చూపు ఉన్న దశలో ఎలాంటి చర్చ లేకుండానే మహిళలకు ఓటు హక్కును మన భారత దేశం కల్పించిందని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కాక పోవడమే మహిళల పట్ల ఉన్న వివక్షకు కారణమని గమనించిన ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు ప్రారంభించిందని అన్నారు. ఉన్న అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకొని నలుగురికి ఆదర్శం కావాలని కలెక్టర్ తెలిపారు.




# ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

**కోహెడ మార్చి 26(ప్రజాక్షేత్రం):** వారం రోజుల నుండి తాగునీళ్లు లేక సముద్రాల గ్రామ మహిళలు కాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన తెలిపారు. సిద్దిపేట జిల్లా కొహెడ మండలం సముద్రాల గ్రామంలో గత వారం రోజుల నుండి తాగునీటి కోసం మహిళలు చాలా అవస్థలు పడుతూ అధికారులను ఎన్నిసార్లు అడిగినా గ్రామపంచాయతీ కార్యదర్శిని అడిగిన ఫలితం లేకపోవడంతో తమ బాధను వారం రోజుల నుండి ఓపిక పట్టి బుధవారం సిద్దిపేట్ ఎల్కతుర్తి జాతీయ రహదారి మీద ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. దీంతో పలు వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి అధికారులతో మాట్లాడించి రెండు రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత నిరసన ఆపారు. ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకులతో తాగునీటిని ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపు లైన్ వాటర్ ట్యాంక్ కు కలెక్షన్ లేకపోవడం వలన ఇబ్బంది ఏర్పడదని త్వరలోనే కలెక్షన్ ఇస్తామని అన్నారు. ఇట్టి మహిళల నిరసనకు కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సంఘీభావం తెలిపారు.




# దారుణం.. 8 ఏండ్ల చిన్నారిపై లైంగికదాడి



**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**

మహిళలపై, బాలికలపై జరుగుతున్న లైంగికవేధింపుల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనుషులు రోజు రోజుకు విచక్షణ కోల్పోయి.. మృగాళ్ల ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా, కామాంధుల ఆకృత్యాలకు అడ్డుకట్ట పడట్లేదు. ఈ క్రమంలో ఏపీలోని విశాఖ జిల్లాలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 ఏండ్ల చిన్నారిపై ఓ కీచకుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పలుమార్లు ఆ చిన్నారిని లైంగిక వేధింపులకు పాల్పడినట్టు సమాచారం. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటకు వచ్చింది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


# దేశవ్యాప్తంగా యూపీఐ సేవల్లో అంతరాయం..




**హైదరాబాద్ మార్చి 26(ప్రజాక్షేత్రం):**

దేశవ్యాప్తంగా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. యూపీఐ సర్వర్ డౌన్ కావడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూపీఐ ద్వారా జరిగే ఆన్‌లైన్ సేవలు దాదాపు గంటకు పైగా నిలిచిపోయాయి. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి సేవలు పనిచేయడం లేదు. పెట్రోల్ బంకులు, హోటళ్లు, రెస్టారెంట్లు మొదలైన వివిధ ప్రాంతాల్లో ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలనుకున్న వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై వినియోగదారులు సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. సాయంత్రం ఏడు గంటల తర్వాత యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. యూపీఐపై ఆధారపడిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# ప్రభాస్ హైదరాబాద్ అల్లుడు కాబోతున్నాడా..!



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అంటే మనకు ఠక్కున గుర్తొచ్చే పేరు ప్రభాస్.ఆయన తోటి వాళ్లందరు పెళ్లి చేసుకొని పిల్లలతో సరదాగా గడుపుతుంటే ప్రభాస్ మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. ఆయన ఓ ఇంటివాడైతే చూడాలని తన డైహార్ట్ ఫ్యాన్స్ కలలు కంటున్నారు. అయితే ప్రభాస్ అదిగో ఇదిగో అంటున్నాడే తప్ప పెళ్లిపై ఎలాంటి ప్రకటన చేయడం లేదు. 1979 అక్టోబర్ 23న జన్మించిన ప్రభాస్ వయస్సు ఇప్పుడు 45 ఏళ్లు కాగా, ఆయన ఇంకా ఎప్పుడు పెళ్లి చేసుకుంటాడని ఇండస్ట్రీలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. బాహుబలి తర్వాత ప్రభాస్ కు వేల్లల్లో పెళ్లి సంబంధాలు వచ్చాయంట.ప్రభాస్ క్రేజ్ ప్రపంచ వ్యాప్తంగా వెళ్లడంతో ఏకంగా డార్లింగ్ తో పెళ్లికి సిద్ధమంటూ 5000 మంది మ్యారేజ్ ప్రపోజల్స్ వచ్చిన కూడా ఆయన వాటన్నింటిని పక్కన పెట్టేశాడట.

ఆ మధ్య ప్రభాస్ తన స్నేహితుడు గోపిచంద్‌తో కలిసి నందమూరి బాలకృష్ణ అన్‌స్టాపబుల్ షోలో పాల్గొన్నాడు.ఆ సమయంలో బాలయ్య.. ప్రభాస్‌ని పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు అని అడగగా,తాను బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తర్వాత పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా బదులిచ్చారు. ఇక ప్రభాస్ తల్లి శివ కుమారి, పిన్ని శ్యామలాదేవి ప్రభాస్ పెళ్లిపై పలుమార్లు స్పందిస్తూ ఉంటారు. తొందరలోనే చేసుకుంటాడు అని చెబుతున్నారే తప్ప ప్రభాస్ మాత్రం పెళ్లి పీటలు ఎక్కడం లేదు. తాజాగా ప్రభాస్ పెళ్లికి సంబంధించి ఓ వార్త నెట్టింట తెగ హల్చల్ చేస్తుంది. హైదరాబాద్ కి చెందిన ఓ బడా బిజినెస్ మెన్ కూతురిని ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నాడట. కృష్ణం రాజు భార్య శ్యామలా దేవి ఓ పెద్దింటి అమ్మాయిని చూసి లోలోపలే పెళ్లి పనులు మొదలు పెట్టారనే టాక్ నడుస్తుంది.

ప్రభాస్ పెళ్లిపై పుకార్లు రావడం ఇదేమి కొత్త కాదు. గతంలో ఎన్నో ఇలాంటి వార్తలు బయటకు వచ్చిన అవి రూమర్స్ లాగానే మిగిలిపోయాయి. మరి ఈ వార్త కూడా రూమర్‌గానే మిగులుతుందా, లేదంటే 45 ఏళ్ల ప్రభాస్ దీనిని నిజం చేస్తాడా అన్నది చూడాలి. ఇక వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్న ప్రభాస్ చివరిగా 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలతో ప్రేక్షకులను అలరించారు. ఆ రెండు చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద పెద్ద హిట్ సాధించాయి. సలార్ ఏకంగా 700 కోట్లకు పైగా వసూళ్లు సాధించగా, కల్కి 2898 ఏడీ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్ల గ్రాస్ ను కలెక్ట్ చేసి మరో వెయ్యి కోట్ల సినిమాగా ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర సరికొత్త చరిత్ర సృష్టించింది.

# మంగళవారం సీక్వెల్‌లో శ్రీలీల.?



ఏండేండ్ల కిందట ఆర్‌ఎక్స్ 100 సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన దర్శకుడు అజయ్ భూపతి. అంచనాలు లేకుండా వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించడమే కాకుండా తొలి సినిమాతోనే నటుడు కార్తికేయని స్టార్ హీరోని చేసింది. అయితే ఆ సినిమా అనంతరం అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన మహాసముద్రం ఫ్లాప్ అవ్వగా.. చాలా గ్యాప్ తీసుకుని మంగళవారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. తన లక్కీ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్‌గా పెట్టి సినిమా తీశాడు. ప్రియదర్శి ఇందులో కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది.


అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు అజయ్ భూపతి ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్ అయితే బాగుంటుందని దర్శకుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనికి సంబంధించి ప్రస్తుతం వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొదటి పార్ట్‌లాగే ఇందులో కూడా కథానాయిక గ్రామీణ యువతి పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్ సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

మంగళవారం ఫస్ట్ పార్ట్ సినిమా కథ విషయానికి వస్తే.. ఊర్లో ప్రతి మంగళవారం అక్రమసంబంధం కలిగివున్న జంట భయంకరంగా హత్యకు గురవుతుంటారు. వారి బండారాన్ని ఓ అగంతకుడు ఊళ్లో ఏదో ఒక గోడమీద రాసి ఆ జంటను చంపుతుంటాడు. ఆ మిస్టరీని ఛేదించటానికి లేడీ ఎస్ఐ రంగంలోకి దిగుతుంది. కానీ ఆ ఊరు సహకరించదు. అసలు ఈ హత్యలు ఎవరు చేస్తున్నారో తెలుసుకోటానికి ఊరుఊరూ నడుంబిగించి రాత్రుళ్లు వెతకడం మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆ ఊరుకి సంబంధించిన ఓ కుర్రాడు గోడమీద రాస్తూ ఊరిజనానికి దొరికిపోతాడు. వాడ్ని తన్నీ స్టేషన్‌కి అప్పజెబుతారు. అయితే, మరణించిన శవాల పోస్ట్‌మార్టం రిపోర్ట్ ప్రకారం చంపింది ఆ దొరికిన కుర్రాడు కాదు. దాంతో అతడ్ని పోలీసులు వదిలేస్తారు. ఇంతకీ ఆ హత్యలకు కారణం ఏంటి? ఎవరు చంపుతున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగిలినకథ.

# ది ప్యారడైజ్ నుండి మరో పోస్టర్ రిలీజ్..

నేచురల్ స్టార్ నాని ప్రజంట్ హీరోగా, నిర్మాతగా ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. చివరగా 'దసరా' మూవీతో వచ్చిన నాని ప్రజంట్ వరుస సినిమాలు లైన్ పెట్టాడు. అందులో 'ది ప్యారడైజ్' మూవీ ఒకటి. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి, ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్ లో నాని తన లుక్ తో షాక్ ఇచ్చాడు. రెండు జడలతో రా అండ్ రస్టిక్ లుక్‌లో కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'చరిత్రలో అందరూ చిలకలు, పావురాల గురించి రాసిర్రు గానీ, గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్లి నడిచే శవాల కథ. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ' అంటూ వీడియోలో వినిపించిన వాయిస్ ఓవర్, అందులో కనిపించిన విజువల్స్ ఎంతో ఆకట్టుకున్నాయి. దీంతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోయాయి.

ఇక ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ, బెంగాలీ భాషలతో పాటు ఇంగ్లిష్, స్పానిష్ లాంటి విదేశీ భాషల్లోనూ, వచ్చే ఏడాది మార్చి 26న ఒకేసారి విడుదల కానుంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నా ఈ మూవీకి అనిరుధ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ అవినాశ్ కొల్లా పనిచేస్తున్నారు. అయితే ఈ రోజు మార్చి 26 కావడంతో.. తాజాగా మూవీ టీం సోషల్ మీడియాలో 'ది ప్యారడైజ్' నుండి ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో నాని వైల్డ్‌గా కనింపించాడు. ఈ రోజుతో ఇంకా 365 డేస్ మాత్రమే అనే క్యాప్షన్ తో ప్రజంట్ ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.




# టాలీవుడ్‌కు 'టాటా' చెప్పేసిన 'హలో' బ్యూటీ



బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రియదర్శన్- లిజి ముద్దుల కూతురు కళ్యాణి ప్రియదర్శన్ డిఫరెంట్‌గా బిహేవ్ చేస్తుంది. హలోతో టాలీవుడ్‌కు పరిచయమైన కళ్యాణి ప్రియదర్శన్ చిత్రలహరిలో కూడా డీసెంట్ క్యారెక్టర్‌తో ఆకట్టుకుంది. ఈ రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొట్టడంతో తెలుగు చిత్రపరిశ్రమకు మరో స్టార్ హీరోయిన్ దొరికేసింది అనుకుంటున్న సమయంలో రణరంగం ఆమె టాలీవుడ్ కెరీర్ పైనే దెబ్బేసింది. హలో, చిత్రలహరి హిట్స్ తర్వాత శర్వాతో చేసిన రణరంగం డిజాస్టర్ టాక్ రావడంతో మలయాళంకు వెళ్ళింది. ఫస్ట్ మూవీ మరక్కార్ డిజాస్టర్ అయినప్పటికీ 'హృదయం'తో కుర్రాళ్ల క్రష్ బ్యూటీగా మారిపోయింది. ఆ తర్వాత చేసిన బ్రో డాడీ, తాలుమల్ల, శేషం మైకెల్ ఫాతిమా, ఆంటోనీ, వర్షంగళక్కు శేషం సినిమాలు కళ్యాణిని మలయాళ ఇండస్ట్రీలో హై డిమాండ్ హీరోయిన్‌గా మార్చేశాయి. ఎట్ ప్రజెంట్ కళ్యాణి చేతిలో త్రీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. తమిళంలో భారీ బడ్జెట్ చిత్రంగా తెరకెక్కుతోన్న జీనిలో నటిస్తోంది. రవి మోహన్ హీరో. కృతి శెట్టి మరో హీరోయిన్. అలాగే మలయాళంలో రెండు క్రేజీయెస్ట్ సినిమాలు చేస్తోంది. ఫహాద్ ఫజిల్ సరసన ఒడుం కుతిర చద్దాం కుతిరాతో పాటు దుల్కర్ సల్మాన్ బ్యానర్ వే ఫారర్ ఫిల్మ్స్ పతాకంపై మరో మూవీ చేస్తోంది. కాగా, తాజాగా మరో తమిళ ప్రాజెక్టుకు కమిటైనట్లు టాక్. కార్తీ 29లో ఈమెనే హీరోయిన్ అని చర్చ నడుస్తుంది. తానక్కరన్ ఫేం 'తమిళ్' దీనికి దర్శకుడు. ఈ సినిమా లాస్ట్ ఇయరే ఎనౌన్స్ చేయగా.. రీసెంట్లీ కళ్యాణీ ఫీమేల్ లీడ్‌గా సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. మరీ ఇటు కోలీవుడ్, మాలీవుడ్ పై ఫోకస్ చేస్తూ ఆరేళ్లుగా టాలీవుడ్ ను మర్చిపోతున్న ఈ స్టార్ కిడ్ తనయ.. తెలుగు ప్రేక్షకులకు మళ్లీ ఎప్పుడు హాలో చెబుతుందో.

PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070.
PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459,
EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330